విశాఖపట్టణం
శుక్రవారం 11 ఏప్రిల్ 2025
For a pure tomorrow..
jayajayahey. in
సంపుటి : 8 సంచిక : 159
వెల : రూ.5/- పేజీలు : 8

# జయజయహే

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool



## దేశం విడిచి వెళ్లొద్దు

### కాకాణిపై లుకౌట్ నోటీసులు

### బిగుసుకుంటున్న ఉచ్చు

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. తాజాగా.. పోలీసులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. గురువారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై లుక్ఔట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు.. అన్ని ఎయిర్‌పోర్ట్‌లు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్ తిరస్కరణకు గురైంది. కాకాణి వేసిన అనుబంధ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇప్పటికే.. పోలీసులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు.. అయినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో ఆరు పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి. క్వార్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా - మిగతా2లో


# తహాశీల్దార్ల కొరత

### ఇన్‌చార్జులతో నడుస్తున్న కలెక్టరేట్‌లోని రెండు సెక్షన్లు

### మొత్తం నాలుగు ఖాళీలు

### రెండు, మూడు మండలాల తహాశీల్దార్లపై ఫిర్యాదులున్నా...సమర్థులైన అధికారులు లేకపోవడంతో ఆచితూచి అడుగులేస్తున్న ఉన్నతాధికారులు

### అల్లూరి జిల్లా నుంచి ఇద్దరు తహాశీల్దార్లను ఏడాదిగారిలీవ్ చేయని వైనం



ప్రత్యేక ప్రతినిధి జయజయహే విశాఖపట్నం

జిల్లాల విభజన తరువాత విశాఖకు తహాశీల్దార్ల కొరత ఏర్పడింది. కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత మండలాల సంఖ్య తగ్గినా పని భారం ఏ మాత్రం తగ్గలేదు. ప్రొటోకాల్, పలు పథకాల అమలు, నిరంతరం కోర్టులకు హాజరు వంటి అంశాలతో రెవెన్యూ శాఖ ఉక్కిరిబిక్కిరవుతుంది. ప్రస్తుతం జిల్లాలో నాలుగు తహాశీల్దార్ పోస్టులు ఖాళీగా ఉండగా, మరో తహాశీల్దార్ సెలవులో ఉన్నారు. కలెక్టరేట్‌లో నాలుగు సెక్షన్లూ కీలకమైనవే. ప్రస్తుతం పాలన, భూ పరిపాలన సెక్షన్‌లకు మాత్రమే పూర్తిస్థాయి తహాశీల్దార్లు ఉన్నారు. మెజిస్ట్రీరియల్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఎన్నికలు, ఇతర విభాగాలు ఇన్‌చార్జుల పర్యవేక్షణలో ఉన్నాయి. పూర్తిస్థాయి తహాశీల్దార్లు లేకపోవడంతో ఉన్నవారిపైనే పని భారం పడుతోంది. అలాగే కలెక్టరేట్‌లో ప్రొటెక్షన్, జీవీఎంసీలో ఎస్టేట్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంకా విశాఖ ఆర్డీవో కార్యాలయం ఏవో సెలవులో ఉన్నారు. వచ్చే జూలైలో కలెక్టరేట్ ఏవో, భూసేకరణ విభాగం తహాశీల్దార్, భీమిలి ఆర్డీవో కార్యాలయ ఏవో పదవీ విరమణ చేయనున్నారు. ఇదిలావుండగా జిల్లాలో ఇద్దరు, ముగ్గురు తహాశీల్దార్లపై పలు రకాల ఫిర్యాదులున్నాయి. వీరి పనితీరుపై జిల్లా యంత్రాంగం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. రెండు మండలాల్లో భూ వివాదాలపై నిత్యం పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. మరో తహాశీల్దార్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురవ్వడంతో అక్కడ డీటీపై భారం పడుతుంది. వారిని బదిలీ చేసి - మిగతా2లో

## 30న సింహాచలేశుని చందనోత్సవం

### ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

### ఎవరికీ ఇబ్బందులు వుండరాదు

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ అధికారులతో సమీక్ష




ప్రత్యేక ప్రతినిధి జయజయహే

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం ఈ నెల 30వ తేదీన జరగనుంది. ఈ యాత్రను సజావుగా, శోభాయమానంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలి. టిక్కెట్ల విక్రయం నుండి వాహనాల నిర్వహణ వరకు ప్రతీ అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి అని - మిగతా2లో



## వచ్చేవారంలో భూకంపం?

### ఏపీ, తెలంగాణకు హెచ్చరిక

### ట్వీట్ చేసిన ఎర్త్ క్వేక్ రీసెర్చ్ సంస్థ

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలోని రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ తెలిపిందిఈ మధ్య వరుస భూకంపాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఊహించని భూప్రకంపనలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికే దేశ, ప్రపంచ వ్యాప్తంగా భూమి కంపించింది. అందులో గతంలో ఏపీ, తెలంగాణ వంటి రెండు తెలుగు రాష్ట్రాలను భూకంపం భయభ్రాంతులకు - మిగతా2లో

## మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు

### ఇంకా కాస్త కోలుకోవాల్సి ఉంది

### మా కుటుంబంపై ఆంజనేయుని కృప

### ఎక్స్‌లో మెగాస్టార్ చిరంజీవి ప్రకటన

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఆరోగ్యంపై మెగా స్టార్ చిరంజీవి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. గురువారం సింగపూర్‌లో చిరంజీవి మాట్లాడుతూ.. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చే శాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు. మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం - మిగతా2లో



## ప్రపంచ బాషల్లో సంపూర్ణ శ్రీమద్భగవద్గీత

### ఆడియో రూపొందించి అందించడమే లక్ష్యం

### ప్రతీ పౌరునికి ఒక జీవన పాఠ్య గ్రంథం కావాలి

### లోకార్పణ సభలో డా.గజల్ శ్రీనివాస్ .వెల్లడి





## విశాఖ ఉక్కును ఏం చేస్తారు

### ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

### మిట్టల్ స్టీల్ కోసం పాకులాట తగదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ.

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును కాదని, - మిగతా2లో

## జగన్ కుటుంబంపై తీవ్ర వ్యాఖ్యలు





### ఐటీడీపీ కార్యకర్త కిరణ్ అరెస్టు

### పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం

### కిరణ్‌ను వెంబడించిన మాజీ ఎంపీ గోరంట్ల

### అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

చేబ్రోలు కిరణ్ చేసిన పోస్టులు కేవలం విమర్శల స్థాయిలో కాకుండా వ్యక్తిత్వ హననానికి దారి తీసేలా ఉండటంతో, ఆ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయ్యాయి. దీంతో ప్రతిపక్ష వైసీపీ, అధికార తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల మధ్య తీవ్ర స్థాయిలో పోటాపోటీ పోస్టులు మొదలయ్యాయి. కొందరైతే కిరణ్ వ్యాఖ్యలను సమర్థించగా, - మిగతా2లో

## సందీప్ 26/11 బాధితుడు కాదు.. కర్తవ్యాన్ని నెరవేర్చాడు'

**ముంబై:** మహానగరం ముంబైలో 2008 నవంబర్ 26 నుంచి 29 వరకు జరిగిన 26/11 ఉగ్రదాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడుల్లో లష్కర్-ఏ-తోయిబా ఉగ్రవాదులు తాజ్ మహల్ ప్యాలెస్ హెూటల్‌తోపాటు పలు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ దాడుల్లో తహవ్వుర్ హుస్సేన్ రాణా కీలక పాత్ర పోషించాడనే ఆరోపణలు ఉన్నాయి. 2025 ఏప్రిల్ 10న రాణాను భారత్‌కు అమెరికా అప్పగించింది.

ఈ దాడుల సమయంలో జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) కమాండో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తాజ్ హెూటల్‌లో ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమరణం పొందారు. అతని ధైర్యం, తెగువ, త్యాగం దేశానికి స్ఫూర్తిగా నిలిచాయి. ఉగ్రవాది తహవ్వుర్ హుస్సేన్ రాణా భారత్‌కు రానున్నాడనే సంగతి తెలుసుకున్న మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తండ్రి కె. ఉన్నికృష్ణన్, ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ 'సందీప్ 26/11 బాధితుడు కాదు, అతను తన కర్తవ్యం నిర్వర్తించాడు' అని అన్నారు. రాణా లాంటి ఉగ్రవాదులు ఈ దాడులకు కారణమని, అలాంటివారు భారత న్యాయవ్యవస్థలో శిక్షను ఎదుర్కోవాలని, న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులందరికీ ఇది ఒక ఆశాకిరణం' అని ఆయన పేర్కొన్నారు. తహవ్వుర్ రాణా భారత్‌కు అప్పగించిన కారణంగా 26/11 దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో అతనికి గల సంబంధాలు బయటపడే అవకాశం ఉంది.

## 11న వారణాసికి ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్‌లోని తన నియోజకవర్గమైన వారణాసిని సందర్శించనున్నారు. ఈ సందర్భంలో ఆయన ఒక బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అలాగే రూ. 3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రాజెక్టులలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు పథకాలు ఉన్నాయి. వీటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయి. అలాగే ప్రధానమంత్రి పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్, రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభించనున్నారు. శాస్త్రి ఘాట్, సమ్నే ఘాట్‌లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇదేవిధంగా వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ (వీడీఏ) చేపట్టిన వివిధ ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధాని మోదీ వారణాసి లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. తరువాత రెండున్నర గంటల పాటు అక్కడే ఉంటారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. 4,000 మంది పోలీసులను మోహరించారు.

## విశాఖ ఉక్కును ఏం చేస్తారు

-మొదటిపేజీ తరువాయి

మెటల్ స్టీల్ ప్లాంట్ కోసం పాకులాట తగదన్నారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లిలో ఏర్పాటు చేయనున్న మిట్టల్ స్టీల్ కు క్యాపిటివ్ మైన్స్, పోర్టు కేటాయించవలసిందిగా పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరటం సరైంది కాదు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వాలకు పట్టకపోవడం శోచనీయం. 32 మంది ప్రాణ త్యాగాలతో "ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు"గా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించి, అభివృద్ధి చేయకపోతే పాలకులు చరిత్ర హీనులుగా మిగిలిపోవటం ఖాయం. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి క్యాపిటివ్ మైన్స్ కేటాయించమని అడగకుండా, మిట్టల్ ఏర్పాటు చేసే స్టీల్ ఫ్యాక్టరీకి మైన్స్ కేటాయించి, పోర్టు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరటం దుర్మార్గం. కేంద్రం చేస్తున్న కుటిలయత్నాలకు రాష్ట్ర ప్రభుత్వం సై అనటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇప్పటికైనా స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ ఉక్కు అభివృద్ధి పట్ల దృష్టి సారించాలని, ఆ తదుపరి మాత్రమే మిగిలిన వాటి కోసం ఆలోచించాలని సూచిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తొలుత విశాఖ ఉక్కుకు క్యాపిటివ్ మైన్స్ కేటాయించేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిందిగా కోరుతున్నాం అని రామకృష్ణ పేర్కొన్నారు.

## ప్రపంచ బాషల్లో సంపూర్ణ శ్రీమద్భగవద్గీత

ప్రపంచ బాషలలో సంపూర్ణ శ్రీమద్భగవద్గీత ఆడియో ను రూపొందించడమే తన లక్ష్యమని డా. గజల్ శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటికే 25 భాషల్లో రికార్డింగ్ పూర్తి అయ్యిందని వివరించారు. అంతేగాక శ్రీమద్భగవద్గీత యూట్యూబ్ , ఇతర మాధ్యమాల ద్వారా ఉచితంగా వినవచ్చునని, పల్లె పల్లె కు, గుండె గుండె కు , ఖండఖండాతరాలకు గీతను చేర్చాలన్నదే తన ఆశయమని శ్రీమద్భగవద్గీత తెలుగు ఆడియో లోకార్పణ సభలో డా.గజల్ శ్రీనివాస్ ప్రకటించారు. తన స్వస్థలమైన పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన గీత ఆవిష్కరణ సభలో డాగజల్ శ్రీనివాస్ తండ్రి కేశిరాజు నరసింహారావు (93) చేతుల మీదుగా డా.గజల్ శ్రీనివాస్ స్వరపరిచి, గానం చేసిన శ్రీమద్భగవద్గీత ఆవిష్కరణ జరిగింది. ఈ సభలో పూర్వ శాసన సభ్యులు డా. సి.హెచ్. సత్య నారాయణ మూర్తి, పూర్వ శాసన మండలి సభ్యులు శ్రీ అంగర రామ మోహన్, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ, కళారత్న రసరాజు, రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ డా. వడ్లమాని రవి , సేవ్ టెంపుల్స్ భారత్ సభ్యులు మేడికొండ శ్రీనివాస్, అడ్డాల వాసుదేవరావు, ముచ్చర్ల సత్య నారాయణ, విఠకుల రమణ, రెడ్డప్ప ధవీజీ , మాంటిస్సోరి వర్మ , తటవర్తి కృష్ణ మూర్తి , స్థానిక పెద్దలు , పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సభలో పాల్గొని డా.గజల్ శ్రీనివాస్ గీతా గాన యాజ్ఞాన్ని అభినందించారు.

# బంగ్లాదేశ్‌కు భారత్ షాక్



**న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం భారత వ్యతిరేక విధానాలు పాటిస్తోంది. దీంతో భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ కు షాక్ ట్రీట్ మెంట్ ఇచ్చింది. ఇకపై భారత భూభాగం మీదుగా బంగ్లాదేశ్ ఇతర దేశాలకు చేసే ఎగుమతులకు అనుమతిని రద్దు చేసింది. ఒక దేశం పక్క దేశం భూభాగం మీదుగా ఇతర దేశాలకు ఎగుమతులు చేసే ప్రక్రియను ట్రాన్స్‌ష ి ప్‌మెంట్ అని అంటారు. భారత ప్రభుత్వం.. బంగ్లాదేశ్‌కు ఇస్తున్న ముఖ్యమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసినట్టు ప్రకటించింది. 2020లో బంగ్లాదేశ్‌కు ఈ సదుపాయాన్ని భారత ప్రభుత్వం అందించింది. దీని ద్వారా బంగ్లాదేశ్ తన ఎగుమతి సరుకులను భారతదేశంలోని భూభాగం మీదుగా ఉన్న ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్లను ఉపయోగించి భారత ఓడరేవులు, విమానాశ్రయాలకు పంపించి, అక్కడి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు అలా కుదరదని ఇండియా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వచ్చింది. ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం ద్వారా బంగ్లాదేశ్ తన సరుకులను నేపాల్, భూటాన్ వంటి దేశాలకు వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేయగలిగేది. అయితే భారత ప్రభుత్వం ఈ సదుపాయాన్ని నిలిపివేయడానికి అనేక కారణాలను పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పిన ప్రకారం.. బంగ్లాదేశ్ కు ఈ సదుపాయం ఉండడంతో ఆ దేశం ఎగుమతుల కారణంగా భారత దేశంలోని విమానాశ్రయాలు, ఓడరేవులు అధిక రద్దీ సమస్య ఎదురవుతోంది. దీని వల్ల సరుకు రవాణాలో ఆలస్యం ఏర్పడుతున్నది. దీంతో పాటు భారత ఎగుమతుల వ్యయం కూడా పెరుగుతోంది. ఈ రద్దీ భారత ఎగుమతులకు ఆటంకంగా మారడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. అయితే ఈ నిర్ణయం వెనుక రాజకీయ పూర్వాపరాలు కూడా ఉన్నాయని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ ఇటీవల చైనాలో పర్యటించారు. ఆ సందర్భంగా భారత ఈశాన్య ప్రాంతాన్ని ల్యాండ్‌లాక్డ్ ప్రాంతంగా వ్యాఖ్యానిస్తూ, ఆ ప్రాంతంలో చైనా ఆర్థిక ప్రభావాన్ని విస్తరించాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయని, అందుకే ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసిందని విశ్లేషకులు అంటున్నారు. భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయం బంగ్లాదేశ్ ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా అక్కడి రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ దీనివల్ల గణనీయంగా నష్టపోవచ్చని అంచనా. ఈ సదుపాయం లేకపోవడం వల్ల బంగ్లాదేశ్ ఎగుమతిదారులు రవాణా ఆలస్యాలు, అధిక ఖర్చులు, వ్యాపారంలో అనిశ్చితి వంటి సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా నేపాల్, భూటాన్, మయన్మార్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ చేస్తున్న వ్యాపారం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే అమెరికా విధించిన అధిక సుంకాల వల్ల ఇబ్బందుల్లో ఉన్న బంగ్లాదేశ్‌కు ఇది మరో పెద్ద ఆర్థిక సమస్యగా మారింది. ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఈశాన్య భారత భద్రతను పరిరక్షించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధతను చాటుతుందని అన్నారు. బంగ్లాదేశ్ ట్రాన్స్‌షిప్‌మెంట్ రద్దు నిర్ణయాన్ని భారత దుస్తుల పరిశ్రమ కూడా స్వాగతించింది. అయితే ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం రద్దు కావడం వల్ల భారత్ ? బంగ్లాదేశ్ వాణిజ్య సంబంధాలపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. ఇది రెండు దేశాల మధ్య ఉనికిలో ఉన్న దౌత్య సంబంధాలలో ఉద్రిక్తతలను ప్రతిబింబిస్తుంది. ఇకపై బంగ్లాదేశ్ తమ ఎగుమతుల కోసం కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఏర్పడినంది.

# ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది



**చెన్నై:** రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది. చాలా విషయాలను ఏఐ అంచనా వేయడం చూస్తున్నాం. ఇప్పుడు సంప్రదాయ యుద్ధాలు (భూమి, జల, వాయు మార్గాల్లో చేసే యుద్ధం) చేసుకునే కాలం పోయింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది" అని ప్రసంగించారు.

**భారత్‌కు తహవ్వుర్ రాణా.. సిద్ధంగా బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, కమాండోలు**

"ప్రస్తుతం మనమంతా 'గ్రే జోన్', హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్క తూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను అమలుచేయగలవు. అందుకే వీటిని సాధనాలుగా మలుచుకుంటున్నారు. సైబర్, అంతరిక్షం, సమాచార యుద్ధాలు కూడా సంప్రదాయ యుద్ధంలా ఎంతో శక్తిమంతమైనవి. వీటితో పోరాడేందుకు బహుళ- డొమైన్ వాతావరణంలో సాయుధ దళాలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది" అని నొక్కి చెప్పారు. "మన పొరుగునున్న ప్రాంతాల నుంచి మనపై పరోక్ష యుద్ధం జరుగుతోంది. అక్కడినుంచి ఉగ్రవాద ముప్పుతో ఇది మరింత తీవ్రమవుతోంది. సైబర్ దాడులకు బలికాకుండా ఉండాలంటే మనమంతా కలిసి పోరాడాలి" అని అన్నారు.

## దేశం విడిచి వెళ్లొద్దు

-మొదటిపేజీ తరువాయి

పేలుడు పదార్థాల వినియోగంపై పొదలకూరు పోలీసు స్టేషన్‌లో కాకాణి సహా పలువురిపై కేసు నమోదైంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏ4గా చేర్చారు. అంతేకాకుండా కాకానిపై అట్రాసిటీ, పోలీసులను దూషించిన ఘటనపై కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు కలిసి రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే కాకాణి అజ్ఞాతవాసం నెల్లూరు పోలీసులకు సవాల్‌గా మారింది. ఆయన జాడ కోసం జల్లెడ పడుతున్నారు పోలీసులు. విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చినా.. స్పందించలేదు. దీంతో లుకౌట్ నోటీసు జారీ చేశారు.

## జగన్ కుటుంబంపై తీవ్ర వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి

మరికొందరు తీవ్రంగా ఖండించారు. విషయం పెద్ద ఎత్తున వైరల్ కావడంతో ప్రభుత్వం దీనిపై తీవ్రమైన చర్యలకు పూనుకుంది. మహిళలు, చిన్నారులపై సైతం నీచమైన వ్యాఖ్యలు చేయడాన్ని సహించేది లేదన్న నిశ్చయంతో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. గతంలో కూడా ఏ పార్టీ వారైనా మహిళలు, చిన్నారులపై ట్రోల్స్ చేయడం, అభ్యంతరక వ్యాఖ్యలు చేస్తే అస్సలు ఊరుకోనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ పెద్దలు పోలీసులకిచ్చిన సూచనల మేరకు మంగళగిరి పోలీసులు, విజయవాడ %-% ఇబ్రహీంపట్నం రోడ్డులో కిరణ్‌ను అరెస్టు చేశారు. ఈ వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ కూడా స్పందించింది. పార్టీ ప్రతిష్ఠను దిగజార్చే వ్యక్తి తమతో కొనసాగలేడు అనే ఉద్దేశంతో, వెంటనే చేబ్రోలు కిరణ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసింది. ఇదే సమయంలో, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ తరహా వ్యవహారాలపై కఠినంగా వ్యవహరించాలని, మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ ఘటన సామాజిక మాధ్యమాల్లో స్వేచ్ఛ పేరుతో అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ఎంత ప్రమాదకరమో మరోసారి గుర్తుచేసింది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం, ఇలాంటి సంస్కృతికి చరమగీతం పాడేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. టీడీపీ అనుబంధ విభాగమైన ఐటీడీపీలో కిరణ్ ఇప్పటివరకు యాక్టివ్ కార్యకర్తగా ఉన్నారు.

**మాజీ ఎంపీ గోరంట్ల అరెస్ట్**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌పై దాడికి యత్నించిన ఆ పార్టీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చేబ్రోలు కిరణ్‌ను పోలీస్ గురువారం అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని వాహనంలో గుంటూరు తరలించే క్రమంలో గోరంట్ల మాధవ్ అడ్డుకున్నారు. ఆ క్రమంలో అతడిపై గోరంట్ల మాధవ్ దాడికి యత్నించారు. అయితే మాధవ్ ప్రయత్నాన్ని గుంటూరు పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గుంటూరు నగరంలోని చుట్టుగుంట సెంటర్‌లో మాధవ్‌ను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం అతడిని పీఎస్‌కు తరలించారు.

## వచ్చేవారంలో భూకంపం?

-మొదటిపేజీ తరువాయి

గురి చేసింది. తాజాగా మరోసారి భూకంప హెచ్చరికలు వచ్చాయి. తెలంగాణలో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే వారం రోజుల్లో రామగుండం కేంద్రంగా భారీ భూకంపం ప్రజలను భయపెట్టే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈసారి భూకంప తీవ్రత భారీ స్థాయిలో ఉంటుందని చెబుతున్నారు. అయితే ఈ భూకంపాల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని లేదని కేంద్ర ఐఎండీకి సంబంధించిన అధికారులు చెబుతున్నారు. కాగా అప్రమత్తంగా ఉండటం మంచిదే. కానీ నిర్ధారణలేని సమాచారంపై ఎవరూ భయపడాల్సిన పనిలేదని అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.. భూ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది. ఈ ట్వీట్ వైరల్‌గా మారింది

## మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు. మార్క్ శంకర్ కోలుకోవాలని.. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటుంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటుంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారికంగా పర్యటించారు. ఆ సమయంలో సింగపూర్‌లో ఆయన కుమారుడు మార్క్ శంకర్ చదువుతోన్న స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుందంటూ సమాచారం అందింది. ఈ ప్రమాదంలో అతడికి కి కాళ్లు, చేతులకు గాయాలైనట్లు పవన్ కళ్యాణ్‌కు సమాచారం అందింది. దీంతో ఆయన సింగపూర్ వెళ్లాలని నిర్ణయించారు. ఆ క్రమంలో పెద్ద సోదరుడు చిరంజీవి దంపతులుతోపాటు పవన్ కల్యాణ్ సింగపూర్ బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే.

## తహాశీల్దార్ల కొరత

-మొదటిపేజీ తరువాయి

కొత్తవారిని నియమించాలంటే సమర్థులైన తహాశీల్దార్ల కొరత ఉండడంతో యంత్రాంగం ఆచితూచి అడుగులేస్తోంది. గత ఏడాది బదిలీల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి విశాఖకు ఇద్దరు తహాశీల్దార్లను బదిలీ చేశారు. ఇప్పటివరకూ అక్కడ కలెక్టర్ రిలీవ్ చేయలేదు. విశాఖ వచ్చేందుకు అల్లూరి, అనకాపల్లి జిల్లాల నుంచి పలువురు సీనియర్లు ఆసక్తి చూపుతున్నా.. అక్కడి కలెక్టర్లు ముందుకు రావడం లేదు. జిల్లాల విభజనలో అనుభవం ఉన్న సీనియర్లు మిగిలిన రెండు జిల్లాలకు వెళ్లిపోయారని, ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని రెవెన్యూ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇంకా డీటీల నుంచి తహసీల్దార్లుగా పదోన్నతుల కోసం ఉమ్మడి జిల్లాలో 32 మంది ఎదురుచూస్తున్నారు. వీరిలో ప్రో డీటీలు 16 మంది, పదోన్నతిపై వచ్చినవారు మరో 16 మంది ఉన్నారు. పదోన్నతుల వివాదం కోర్టులో ఉండడంతో చాలాకాలంగా ప్రతిష్టంభన కొనసాగుతుంది. ప్రోడీటీలు, పదోన్నతి డీటీల మధ్య రాజీ కుదిరి కేసు ఉపసంహరించుకునేంత వరకు తహాశీల్దార్ల పదోన్నతులు ఇచ్చే అవకాశం లేదని అంటున్నారు. ఈ వివాదం కొన్నాళ్లు కొనసాగితే జిల్లాలో తహాశీల్దార్ల కొరత మరింత పెరుగుతుందని వ్యాఖ్యానిస్తున్నారు.

## 30న సింహాచలేశుని చందనోత్సవం

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. ఏప్రిల్ 29 సాయంత్రం 6 గంటల నుంచి సాధారణ దర్శనాలు నిలిపివేత చేయనున్నారని, రూ.1000, రూ.300 ధరల టిక్కెట్ల విక్రయాన్ని అనుకూల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు పాసుల జారీ చేయాలని, కొండపైకి, దిగువన భక్తుల రవాణా కోసం తగిన సంఖ్యలో %=ుజ% బస్సుల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి, మజ్జిగ కేంద్రాలు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులు, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు , పార్కింగ్ సమస్య నివారణకు అదనపు స్థలాల అభివృద్ధి చేయాలని తెలిపారు. పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చీ మాట్లాడుతూ చందనోత్సవం జరుగు ప్రతిచోట కొండపై మరియు దిగువ ప్రాంతంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కోసం అదనపు స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, ఇతర రెవెన్యూ, వైద్య, రవాణా, ఆర్టీసీ, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అన్ని విభాగాల మధ్య సమన్వయం కీలకం అని చెబుతూ, అధికారులు తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ వేడుకను విజయవంతం చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.


# ఈ నెల 15న దేవదాయ శాఖ భూములు వేలం



**రావికమతం ఏప్రిల్ 10**

రావికమతం మండలం కొత్తకోటలో గల శ్రీ రాజలింగేశ్వర స్వామి వారి ఆలయానికి చెందిన భూములను మూడేళ్లు కౌలు నిమిత్తం సాగు చేసుకునేందుకు ఈనెల 15న బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తకోట సర్వే నెంబర్ 394లో గల 4.60,401లో 0.38 ఎకరాల పల్లపు భూమిని 2028 మార్చి వరకు కౌలుకు ఇచ్చేందుకు ఈ వేలంపాట నిర్వహించనున్నట్టు తెలిపారు. 15వ తేదీ ఉదయం కొత్తకోట దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించే ఈ పాటలో పాల్గొనే అభ్యర్థులు 10000 రూపాయలు ధరావత్తు చెల్లించాలని సూచించారు. అలాగే పాటలో పాల్గొనే ముందు లక్ష రూపాయలు సాల్వెన్సీ సర్టిఫికెట్ కూడా అందజేయాలన్నారు. పాత బకాయిలు ఉన్నవారు, పోలీస్ కేసులో ఉన్నవారు ఈ పాటకు ఆనహర్హులని చెప్పారు. హెచ్చుపాటదారుడు పాట ముగిసిన వెంటనే ఒక ఏడాది శిస్తు సొమ్ము ముందుగా చెల్లించాలన్నారు. అలాగే దేవస్థానం పేరున మూడు ఖాళీ చెక్కులు కూడా ఇవ్వాలన్నారు. హిందూ మతానికి చెందిన వారు మాత్రమే ఈ పాటకు అర్హులని చెబుతూ ఏ కారణం చేతనైనా ఈ పాట ఆపు చేయుటకు, వాయిదా వేటకు దేవస్థానానికి పూర్తి అధికారం ఉందని స్పష్టం చేశారు.

# అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా సయ్యపురెడ్డి



**చోడవరం ఏప్రిల్ 10**

అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వడ్డాదికి చెందిన సయ్యపురెడ్డి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షులు మీసాల సుబ్బన్న ఆయనకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వడ్డాదిలో సత్యనారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడారు. తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనకు ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఏఐసిసి పెద్దలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిలకు, డిసిసి అధ్యక్షుడు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు తెలిపారు. సత్యనారాయణ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ లోపనిచేస్తున్నారు. ప్రస్తుతం వడ్డాది టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వడ్డాది,పరిసర గ్రామాలలో ఆయన పలు ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

# ఆ డి ఫారం పట్టా భూమిని స్వాధీన పరుచుకోండి

**-తాసిల్దార్ కు కలెక్టర్ ఆదేశం**

**చోడవరం ఏప్రిల్ 10**



పారిశ్రామికవేత్త కడియాల రాజేశ్వరరావు స్వచ్ఛందంగా అందజేసిన డీ పట్టా భూములను వెంటనే స్వాధీనపరచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణ బుచ్చయ్యపేట తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. చోడవరం నియోజకవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండల%శీ% ఆర్ భీమవరం పంచాయతీ చిన భీమవరం గ్రామంలో గల 30.41 ఎకరాల డి పట్టా, భూములను ఈ నెల 3 తారీఖున గాజువాక కు చెందిన పారిశ్రామికవేత్త కడియాల రాజేశ్వరరావు అనకాపల్లి కలెక్టర్ ని కలసి ప్రభుత్వానికి అప్పగించిన విషయం విదితమే. దీనికి సంబంధించి సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుటకు అవసరమగు చర్యలు సత్వరమే తీసుకొవాలని బుచ్చయ్యపేట మండల తహసీల్ధార్ కి గురువారం కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే గంటా





**ఎండాడ, జయజయహే:**

ఎండాడ, గొల్లలపాలెం పాఠశాలలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. రెండు పాఠశాలల్లోనూ ప్రాథమిక పాఠశాల అడ్మిషన్ల తీసుకోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో అయోమయం నెలకొంటుందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గొల్లలపాలెం పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. గొల్లలపాలెం పాఠశాల భవనం ముందు శిధిలావస్థలో ఉన్న తుఫాను షెల్టర్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. రైతు బజార్ స్థల పరిశీలన ఎండాడలో రైతు బజార్ ఏర్పాటుకు అనువుగా ఉన్న ప్రాంతాలను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. సుభాష్ నగర్ లోని ఖాళీ స్థలంతో పాటు పార్కు స్థలాన్ని కూడా చూశారు. ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో కోరుతున్న రైతుబజార్ ఏర్పాటుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రయత్నాలు వేగవంతం చేశారు. స్థలం ఎంపిక పూర్తయిన తర్వాత సాధ్యమైనంత త్వరగా రైతుబజార్ అందుబాటులోకి తీసుకు వస్తామని గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు. ఎండాడ రాజీవ్ నగర్ లో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రెయిన్లలో నిలిచిపోయిన మురుగు గురించి ఫిర్యాదు చేసినా జీవీఎంసీ పట్టించుకోవడం లేదని స్థానిక మహిళలు చెప్పగా సంబంధిత సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. మురుగు ఎలా నిలిచిపోయిందో చూడకుండా కళ్లు మూసుకుపోయాయా అని తీవ్ర స్వరంతో శానిటరీ ఉద్యోగిని మందలించారు. అనంతరం తాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నీటి ఎద్దడి మరీ ఎక్కువగా ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చెట్టిపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, సారిపల్లి శ్రీను, లొడగల రామ్మోహన్, మంగాదేవి, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.



# కే కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

**-పూర్తి స్థాయిలో డాక్టర్లును నియమించాలి**
**-సిపిఎం డిమాండ్**

**మాడుగుల ఏప్రిల్ 10**

మాడుగుల నియోజకవర్గం పరిధిలోగల కె కోటపాడు, 50 పడకల ఆసు పత్రిలో బోజన సౌకర్యం మేరుగు ప, పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించి శానటరి సెక్యూరిటి సిబ్బందికి కనీష వేతనాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండినాయన్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి ఇర్లేనాయుడుబాబు, గీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి యర్రాదేముడు తదితరులు డిమాండ్ చేశారు. గురువారం వారు కోటపాడు 50 పడకల ఆసు పత్రిని పరీశీలించి సూపర్ డెంట్ డాక్టర్ శ్రీలక్ష్మిని, రోగులను సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..రోజుకి ఒక రోగికి ప్రభుత్వ వంద రూపాయలు ఇస్తుందని దీనికి సరిపడా నాన్యమైన బోజనం పెట్టడం లెదన్నారు. రోగులు అత్యధిక మంది ఇంటి నుండి బోజనాలు తెచ్చు కుంటున్నారని వారి పేర్లు వ్రాసుకోని కాంట్రాక్టర్లు బిల్లులు చేసుకున్నట్లు కోంతమంది రోగులు సిపిఎం నాయకులు ద్రుష్టి కి తీసుకు వచ్చారని తెలిపారు. చిన్న పిల్లలు డాక్టరు,ఎముకల డాక్టరు జనరల్ మేడిషన్ డాక్టర్లు లేరని దీనివలన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో పాటు పర్మినెంట్ స్టఫ్ నర్సులు కోరత తీవ్రంగా ఉందన్నారు. శానటరి వర్క్ కు సెక్యూరిటి గార్డులకు మూడు నేలలు నుండి జీతాలు ఇవ్వక పోవడం కనీస వేతనాలు ఇవ్వక పోవడం దుర్మర్గ మన్నారు. ఈఎరియా కి అతిపెద్ద ఆసుపత్రి ముఖ్యమైన ఆసుపత్రి ఇదేనన్నారు. దీన్ని అన్ని రకాలుగా అబివృద్ధి చేయవలసిన ప్రభుత్వ ఆసుపత్రిలో కనీష సేవలను విస్మరించి ప్రవేటు కార్పొరేట్ వైద్యం వైపు పురుగోలుపు తుందని మండిపడ్డారు. వెంటనే ఆసుపత్రి అబివృద్ధికి ప్రభుత్వ తోడ్పడాలని, పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని,బోజన సౌకర్యం మేరు పర్చాలని, శానటరి సెక్యూరిటి సిబ్బందికి కనిష వేతనాలు చేల్లించి పెండింగ్ జీతాలు చేల్లింపులు చేయాలని వారు డిమాండ్ చేసారు.



# కోర్టు తీర్పు చారిత్రాత్మకం



**-ప్రజా సంఘాల హర్షం**
**పీపి, ఏఎస్ఐ లకు సత్కారం**

**చోడవరం ఏప్రిల్ 10**

చోడవరం న్యాయస్థానాల సముదాయం చరిత్ర లోనే ఇటీవల చారిత్రాత్మక తీర్పు వెలువడిన నేపథ్యంలో చోడవరం ప్రజా సంఘాలు హర్షం చేస్తూ.. అభినందనలు తెలిపాయి. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి లో 10 ఏళ్ల కిందట ఒక చిన్నారిని అతి కిరాతకంగా చంపిన సంఘటనలో ముద్దాయికి చోడవరం కోర్టు మరణ శిక్ష విధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని.. అంతటి ప్రతిభ కనబరిచిన అడ్వకేట్ ఉగ్గిన వెంకట రావు, ఏఎస్ఐ అప్పల నాయుడులను అభినందిస్తూ వారిని సత్కరించేందుకు ఫోరం ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యం లో వ్యవస్థాపకులు ఆర్కె ప్రసాద్ , బద్రి మహంతి వెంకట రావు నేతృత్వం లో ఫోరం ఉపాధ్యక్షులు అడ్వకేట్ టివి రమణ అధ్యక్షతన న్యాయవాదులు, ఉపాధ్యాయులు, సాహిత్య వేత్తలు, సామాజిక కార్య కర్తల తో ఒక అపూర్వ సంఘటన సమావేశం చోడవరం ప్రేమ సమాజం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పుని స్వాగతిస్తూ వారిద్దరిని ఘనంగా సత్కరించారు. నేటి సమాజం లో ఈ తీర్పు ఒక భరోసా,ఒక ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. సత్వర తీర్పులు, కటినాతి కఠినమైన తీర్పులు రావడం కూడా అవసరం అని భావించింది. ముఖ్యం గా యువతలో వారి మానసిక స్థితిలో మార్పు రావాలన్నారు. అందుకు వారిలో వారితో,వారి తల్లి తండ్రులతో అనేక చైతన్య కార్య క్రమాలు నిర్వహిస్తూ..మరో పక్క కఠినమైన తీర్పులు శిక్షలు అవసరం ఆని వేదిక భావించింది..సన్మాన గ్రహీత అడ్వకేట్ వేంకట రావు మాట్లాడుతూ ఈ కేసు విజయం వెనుక ప్రభుత్వ న్యాయమూర్తులుకి ఎన్ని బెదిరింపులు ఎదురైనా సాక్షులు బలంగా నిలబడడం..న్యాయమూర్తుల తీర్పులు..పోలీసు శాఖ సహకారం..వుందని..ఈ సంఘటన వారిని సైతం కలచివేసిందన్నారు. ఒక సవాల్ గా ఒక సామాజిక భాద్యతగా తీసుకుని చాలా జాగర్తగా చేపట్టడం జరిగిందని తెలిపారు..సమాజం లో కూడా ఇంతటి ఆదరణ ప్రోత్సాహం మమ్మల్ని మరింత భాధ్య లుగా చేసిందని..ఫోరం ఫర్ బెటర్ చోడవరం సంస్థకు ధన్య వాదాలు తెలియ జేశాసారు..ఫోరం సభ్యులు న్యాయస్థానం తీర్పుని స్వాగతిస్తూ..న్యాయవాది.. పి పిఉగ్గిన వెంకటరావు, ఏఎస్ఐ అప్పలనాయుడు ప్రతిభని,కృషిని అభినందించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు కి అనకాపల్లి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొడడం మరింత అభినందనీయం అని కొనియాడింది...సమావేశానికి దేముడు మాస్టారు,లక్కవరం సత్యన్నారాయణ మాస్టారు,తెలుగు పండితులు కొండల రావు, రామయ్య రెడ్డి, గుడిమెట్ల సత్యన్నారాయణ, దిబ్బిడి బిఈటీ త్రినాధ్ రాజు, గోవింద్ మాస్టారు, ప్రాత రాజశేఖర్ , కన్నయ్య శెట్టి, సదాశివుని రాజు, ప్రేమ సమాజం రాజు, మోహన్ రాజు డిఫ్ఫెన్స్, చిన బాబు మాస్టారు ప్రెసిడెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, బలరాం, అడ్వకేట్స్. చీపురుపల్లి సూర్య నారాయణ.ే క.శ్రీనివాస్,జి శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకట రావు,దొర, సూర్య, సతీష్, అప్పలనాయుడు, భూపతి రాజు..ఇతర పెద్దలు పాల్గొన్న అభినందించారు.

## మనుషులం కదా, ముద్రలూ మూసలూ ఎందుకు?




నేను అన్నది ఎంతటి సంఖ్యతో సమానం? లక్షలమంది, కోట్లమంది గురించి లెక్కవేస్తున్నప్పుడు కూడా, 'నేను' పక్కన వేసే విలువ ఎంత? నేను అన్నది ఉనికి. ఆ ఉనికిలో నుంచి సమస్త ప్రపంచం, జీవితం వ్యక్తమవుతుంది. కనీసం తనవరకు అయినా 'నేను'తోనే అంతా పుడుతుంది, అంతా అంతమవుతుంది. అటువంటప్పుడు, తనని తాను కేవలం ఒకటిగా లెక్కించుకుని, పెద్ద అంకె ముందు తనను తక్కువ చేసుకోవడం ఎంత కష్టం? ఇతరులను కాపాడడానికి సాహసం చేయడం సరే, అందుకు సిద్ధపడినప్పుడు తనకు తాను చెప్పుకున్న సమర్థన, అనేక ఇతర ప్రాణాల ముందు తానొక్కడే కదా? ప్రాణాలకు తెగించినందుకే కాదు, 'నేను'ను జయించిన ఈ సమర్థన వల్ల కూడా సుభాన్ మనందరి ఆరాధనలకు అర్హుడు.

ఒక ఉదాత్తమైన మానవీయత తారసపడినప్పుడు, దైనందిన అల్పత్వం నుంచి ఉద్ధరింపు దొరికిన తన్మయ భావన కలుగుతుంది. ఆ క్షణాలను కూడా కలుషితం చేయడానికి కావలసినంత కల్మషం సమాజంలో యథావిధిగా ప్రవహిస్తూనే ఉంటుంది. సుభాన్ మతం గురించిన ప్రస్తావన అటువంటిదే. అతను ముస్లిమ్ కావడాన్ని ఒకరు ఎక్కువచేసినా, మరొకరు తక్కువ చేసినా, అందులో విషాదం తప్ప మరేమీ లేదు. సుభాన్ స్థానంలో ఒక శంకర్ కూడా ఉండి ఉండవచ్చు అతను కూడా మరొక సమర్థనతో ప్రాణాలకు తెగించి ఉండేవాడేమో? మంచితనం ఏ మతస్థులకూ గుత్త సొత్తు కాదు, చెడ్డ తనం కూడా అంతే. నేరగాళ్లు, ఉత్తములు ఏ గుర్తింపునకు చెందినవారయినా, ఆ గుర్తింపు సమూహమంతా నేరస్థులూ కాదు, నీతివంతులూ కాదు. సమాజంలో తమ, పర భేదాలను తీవ్రంగా విస్తరింపజేసేవారికి, పరులు మంచిపని చేసినప్పుడు అప్రియంగా ఉంటుంది. పరులకు 'మంచి' పేరు వస్తుందన్న ఉక్రోషం ఉంటుంది. సమాజంలో సహజీవన సంస్కృతి కోరుకునేవారికి మాత్రం ఇటువంటి ఉదంతాలు జరిగినప్పుడు పండగే. వారిది ఒక నిస్సహాయ స్థితి. 'పరులు'గా చిత్రితమయ్యేవారు కూడా మంచివారే అని చెప్పగలిగే ఉదాహరణలు ఇట్లా రూపొందుతూ ఉండాలి, వారికి. అందరూ, కనీసం శ్రమజీవులందరూ, లోలోపల, సారాంశంలో, పదిమంది కోసం, పదిమందితో నిలబడేవారే అని సుభాన్ సాహసం చెబుతున్నది. అంతిమంగా, మనుషులలో ఉండే ఏకసూత్రతను, ఏకరూపతను చాటిచెబుతూ, ఒక సముదాయాన్ని, జనశ్రేణిని మూకుమ్మడిగా ఇతరులుగా, పరులుగా చిత్రించే ద్వేషవైఖరిని పరాజితం చేస్తున్నది. కానీ, ఈ విలువను నిరూపించడం కోసం, మంచివారిగా, త్యాగజీవులుగా ఉండే నిర్బంధ భారాన్ని ఆ 'పరులు' మోయవలసి రావడం విచారం కలిగిస్తుంది. ఎంత మంచితనాన్ని కుమ్మరిస్తే, నిర్మించి నిర్మించి వదిలిన రాక్షసముద్రలు తొలగిపోతాయి?

ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆపద్బాంధవుల్లాగా వచ్చే ధీరోదాత్తులు కొందరున్నట్టే, తామనుకున్న ధర్మాన్ని రక్షించడానికి ప్రాణాలు తీయగలిగేవారు కూడా కొందరు ఉంటారు. వారిలో గోరక్షకులమంటూ ఆయుధాలతో సంచరించేవారు కూడా కొందరుంటారు. వారికి గోవుల రక్షణ ముఖ్యం. అందుకోసం స్వచ్ఛంద సైనికుల్లాగా, ఎక్కడెక్కడ పశువుల రవాణా జరుగుతుందో, ఎవరెవరు పశుమాంసం తింటూ ఉంటారో నిఘావేసి పట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. పట్టుకునే క్రమంలో, ఆగ్రహం ప్రకటించే క్రమంలో మనుషుల ప్రాణాలను తీయడానికి కూడా వారు వెనుకాడరు. చట్టాలను కూడా ఖాతరు చేయని గాఢమైన విశ్వాసం వారిది. హర్యానాలో పోయిన సంవత్సరం పశువుల రవాణాదార్లు అన్న అనుమానంతో ఇద్దరిని వారి వాహనంతో సహా దహనం చేయడం, అనంతరం జరిగిన హింసాకాండ తెలిసిందే. పరిస్థితి ఏమీ మారలేదు. ఈ ఆగ?స్ట్ నెలాఖరులో పాత సామాన్లు అమ్మి బతికే ఒక వలస కార్మికుడిని ఈ గోరక్షకులు చంపేశారు. అతను బెంగాల్ నుంచి వచ్చాడు. బీఫ్ తిన్నాడని అతని మీద అభియోగం. ఈ సంఘటన మీద నిరసనలు వినిపించినప్పుడు, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైని దిగ్భ్రాంతికరమైన వ్యాఖ్యలు చేశారు. "ఆవులంటే వాళ్లకు అంతటి భక్తి, వాళ్లను ఎవరు ఆపగలరు?" అన్నాడాయన. ఇటువంటివి జరగకూడదు, ఇటువంటివి చేయకండి, అని కూడా అన్నారు తప్ప, చేసినవారిని చట్టం ఉపేక్షించదన్న మాట అనలేదు. ఆ ఘాతుకం సరే, దానికి మించి బాధ కలిగించే అంశం, ఆ హత్య చేసినవారిలో ఇద్దరు మైనర్లు ఉండడం. ఎటువంటి తరం తయారవుతోందన్న బాధ కలుగుతుంది. బీజేపీ దట్టిస్తున్న ఆవేశాల వల్లనే ఇటువంటివి జరుగుతున్నాయని టీఎంసీ నాయకురాలు మహువా మొయిత్రా అన్నారు కానీ, బీజేపీ నేతలందరూ సైనీ లాగా మాట్లాడలేదు. "ఇదేమి అన్యాయం? ఇందులో గోరక్షణ ఏముంది? ఇది మానవత్వానికే అవమానం, పోలీసులు కఠినచర్య తీసుకోవాలి" అన్నారు బీజేపీ ఎంపీ ధరంబీర్‌సింగ్. చూపు పూర్తిగా కలుషితం కాని రాజకీయవాదులు లేకపోలేదు. ఈ సంఘటనలో హతుడు నిరుపేద. అతని మతమేమిటో స్పష్టంగా తెలుసును. అతను బీఫ్ తిన్నాడో లేదో కానీ, తినడానికి ఆస్కారమున్న పుట్టుకే అతన్ని చంపడానికి కావలసిన ఆధారం. అతన్ని ఒక మనిషిగా, అతనిది ఒక ప్రాణంగా చూడడానికి ఆ పుట్టుకే ఒక అవరోధం.

భారతదేశంలో గోవులను మాంసానికి కానీ, ఇతర అవసరాలకు కానీ వధించడాన్ని నిరోధించడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రయత్నిస్తే, అందుకు సామరస్యంతో జనాభిప్రాయాన్ని కూడగట్టడమూ అసాధ్యం కాదు. కానీ, ఇక్కడ సామరస్యమూ, పరిష్కారమూ ముఖ్యం కావు. సమస్య, ఘర్షణా కొనసాగడమే వారికి ప్రయోజనకరం. నిజానికి, సమస్య మూలకారణాలలోకి వెడితే, పరిస్థితి కొంత అర్థమవుతుంది. గోవులను నిర్వహించడం రైతాంగానికి అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. పశువులతో కూడిన వ్యవసాయం బాగా జరిగే రోజుల్లో కూడా, శ్రమచేయలేని, పాలివ్వలేని పశువులను రైతులు విక్రయించేవారు. సంక్షోభంలో ఉన్న రైతాంగమే గోవులను అమ్ముతున్నది. కబేళాలు కొంటున్నాయి. పశు మాంసాన్ని ఇతర దేశాలకు ఎగుమతిచేసే పెద్ద పెద్ద కబేళాలేవీ బీఫ్ భక్షక సామాజిక, మతవర్గాలకు చెందినవి కావు. ఈ రెండు చోట్లా గోరక్షకులు ఏ కార్యక్రమమూ తీసుకోరు. పశుమాంసం ఎగుమతిని నిషేధించమని, కబేళాలు మూసివేయమని వారెప్పుడూ ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయరు. తరలింపులు చేసి పొట్టపోసుకునే వారి మీద మాత్రం దాడులు చేస్తారు. మాంసం తీసుకుపోయేవారిని అనుమానిస్తారు. కారణాలు పెద్ద ఆశ్చర్యకరమైనవేమీ కావు. ముద్రలే ముఖ్యం. ముద్రల సహాయంతో చేయగలిగే సమీకరణలు ముఖ్యం.

మనుషుల మీద పడే ముద్రలు, ఒక్కోసారి ఆ ముద్రల నుంచి రక్షణ ఉన్నవారిని కూడా బలితీసుకుంటాయి. ఆగస్టు నెలలోనే హర్యానాలో ఒకచోట పశువులను ఎస్‌యువి వాహనంలో తరలిస్తున్నారన్న సమాచారం తెలిసి, గోరక్షక బృందం మాటువేసింది. ఆ సమయంలో ఎదురైన ఒక వాహనాన్ని అడ్డగించబోతే, లోపల ఉన్నవారు బెదిరిపోయి, వేగం పెంచి పారిపోవడానికి ప్రయత్నించారు. దానితో గోరక్షకులు తుపాకితో కాల్పులు జరిపారు. ఆ ఘటనలో వాహనంలో ఉన్న 12వ తరగతి విద్యార్థి ఆర్యన్ మిశ్రా చనిపోయాడు. బహుశా, ఆ సమయంలో వాహనంలోని వారిని 'గుర్తించడానికి' గోరక్షకులకు వీలుకాలేదో, రూపురేఖలు అందుకు అవకాశం ఇవ్వలేదో? అనుమానితులు, అమాయకులు అందరూ ఒకేరకంగా కనిపించడంలోని 'శారీరక' సారూప్యత ఒక్కోసారి హంతకుల చేత 'పొరపాటు' చేయిస్తుంది. భారతదేశపు ముఖాలలో ఇంకా మతవిభజన జరగలేదు. తరలింపుదారులు వీరే అనుకుని పొరపడ్డామని హంతకులు చెబుతున్నారు తప్ప, తాము చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని తుపాకులతో వీధుల్లోకి రావడం తప్పని అనుకోవడం లేదు. ఈ రెండో వరుస సంఘటన తరువాత కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిలో పెద్ద కదలిక లేదు. రెండు రోజుల కిందట మహారాష్ట్రలో కూడా ఒక ముసలాయనను రైల్లో ఒక గుంపు కిందకు తోసేసినంత పనిచేసింది. ఆయన దగ్గర గోమాంసం ఉన్నదని అనుమానం. అటువంటి ఘటనలు సాధారణమైపోయాయి. కానీ, ఆ గుంపు ఎవరు? పోలీసు ఉద్యోగానికి అర్హత పరీక్ష రాయడానికి వెడుతున్న ఉద్యోగార్థులట! రేపు వాళ్లు పోలీసులైతే, న్యాయం ఎట్లా ఉంటుందో? ఈ సంఘటనల్లో మృత్యువు కంటె, హింస కంటె, దేశవ్యాప్తంగా అది వ్యాపింపజేసే భయమూ పరాయితనమే ఎక్కువ బాధిస్తుంది. అంతో ఇంతో సఖ్యత సహజీవనం ఉన్న దక్షిణాదిలో కూడా, విభజనరేఖలు వెలుస్తున్నాయి. మంచిచెడ్డలను చట్టం కాక, విశ్వాసాలు నిర్వచించి అమలుచేస్తున్నాయి. మూసలను బట్టి, ముద్రలను బట్టి మనుగడలు నిర్ణయం అవుతున్నాయి. విభజనల మీద ఆధారపడి రాజకీయార్థిక పరమార్థాలు చెలరేగిపోతున్నాయి!

కొత్త ఆలోచనలు లేకపోవడం ఎవరికైనా అవలక్షణం మాత్రమే, కానీ, బలశాలికీ, పెత్తందారుకీ భావదారిద్ర్యం ఉంటే మాత్రం అది మహా ప్రమాదకరం. ఒకసారి విఫలం అయ్యాక, జనం నీలో చెడు చూడడం మొదలుపెట్టారని తెలిశాక, ఆ గ్రహింపు తెచ్చుకోవడమే మొదట చేయవలసినది. అప్పుడు దిద్దుబాటు కోసం అన్వేషించాలి. అయితే, తప్పులను గుర్తించి దారి సరిచేసుకోవాలి లేదా, కొత్తదారులను వెదుకుతూ ప్రజల సమ్మతిని గెలుచుకోవాలి. ఈ రెండూ చేతకాక, తనకు తెలిసింది ఒకే విద్య, దాన్ని మాత్రమే పదే పదే ప్రయోగిస్తాను, మరింత బలంగా, మరింత తీవ్రంగా ఉపయోగిస్తాను అనుకునే శక్తులు, బహుశా, తమ శూన్యబుద్ధుల కారణంగానే పతనాన్ని చవిచూస్తారు.

# సామాజిక మార్పు కోసం ఉద్యమించిన జ్యోతిరావు పూలే

నేడు జ్యోతిరావు పూలే వర్ధంతి

పి శ్రీనివాస్


నేడు సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం

భారతదేశానికి నిజమైన గురువు మహాత్ముడు జ్యోతిరావు పూలే.

మహిళా విద్య అంటరానితనం రూపుమాపేందుకు విశేష కృషి చేసిన మహనీయుడు. ఈయన వేసిన బాటే నేటి మహిళ లోకానికి పూతోటగా మారింది. జ్యోతిరావు పూలే ను జ్యోతిబాపూలే గా కూడా పిలుస్తారు.భారతదేశంలో మహారాష్ట్రకు చెందిన సామాజిక సంస్కర్త తత్వవేత్త రచయిత పూలే .ఈయన 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించారు.1890 నవంబర్ 28న అదేనగరంలో మరణించారు. ఈయనను 19వ శతాబ్దంలో సంస్కరణ ఉద్యమంలో ప్రముఖ వ్యక్తిగా చెప్పుకోవచ్చు. ఈయన సామాజిక సంస్కరణల ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించారు.కుల వివక్ష సామాజికఅన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన స్ఫూర్తిదాయకుడు.

భారతదేశంలో సామాజిక మార్పు కోసం ఉద్యమాల మార్గాన్ని సుగమం చేసిన ధీరుడు గా చెప్పుకోవచ్చు.కుల వివక్షను వ్యతిరేకించాడు అందరూ సమానమని నమ్మాడు.కుల వ్యతిరేక సామాజిక సంస్థల కోసం 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించాడు. ఈయన క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలో విద్యుత్ అభ్యసించాడు 1840లోసావిత్రిబాయి పూలెను వివాహం చేసుకున్నాడు .దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయులు ఈమె .

మహిళలకు విద్యను అందించడం కోసం పనిచేశాడు . బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించాడు. ఇప్పుడంటే మహిళలు చదువుతున్నారు. ఉద్యోగలు



చేస్తున్నారు విదేశాలకు వెళ్తున్నారు అని అప్పట్లో ఆ పరిస్థితి లేదు.ఆడపిల్లపాఠశాలలో అడుగుపెడితే పాపంగా భావించేవారు. వారు ఇంటి పనులకు పొలం పనులకు వంట పనులకు పరిమితమయ్యేవారు. వీటి వ్యతిరేకంగా మాట్లాడితే సంఘ బహిష్కరణ చేసేవారు. అలాంటి రోజుల్లో అనుచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి వారిలో ఆత్మస్తర్యం కల్పించి సాధికారత కోసం కృషి చేసిన మహా వ్యక్తి జ్యోతి రావు పూలే. మహారాష్ట్రలో మత సంస్కరణ ఉద్యమం ఉదృతంగా సాగుతున్న రోజులవి.మరోవైపు కుల వ్యవస్థ యాత్ర జరుగుతున్న సమయం కూడా .ఆ సమయంలోనే స్త్రీ విద్య పట్ల ఉన్న దురాచారాన్ని విముక్తి చేయడానికి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభించారు.1848 లో బాలికల కోసం తొలి మహిళ పాఠశాలను సావిత్రిబాయి పూలే ప్రారంభించారు.ఆ పాఠశాలలో తొలి మహిళ ఉపాద్యాయులు కూడా ఆమె. అయితే అప్పట్లో ఒక వర్గం దీనిని తీవ్రంగా వ్యతిరేకించడంతో పాఠశాలను మూసేశారు.

సామాజిక మార్పు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సత్యశోధక సమాజాన్ని స్థాపించారు.శూద్రులు అతిశూద్రులకు విద్య కోసం న్యాయం కోసం వారిని ప్రోత్సహించడం, అణచివేత నుంచి విముక్తి కలిగించడం, అనగారిన వర్గాల యువతకు పరిపాలన రంగంలో ఉపాధి అవకాశం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టేవారు. 1888 లో ముంబైలో జరిగిన సమావేశంలో జ్యోతిరావు పూలే కు మహాత్మా బిరుదు ప్రధాన చేశారు. పూలే సంస్కరణ ఉద్యమాల కారణంగా నేటి దేశంలో బాలికలు చదువుకోగలుగుతున్నారు. సామాజిక మేధో స్థాయిలో బానిసత్వం నుంచి ప్రజలను విడిపించే ఎన్నో ఉద్యమాలు ఆయన హయాంలో పురుడు పోసుకున్నాయి.అవి ఈనాటికి కొనసాగుతూనే ఉన్నాయి. ఆయన ఈ లోకాన్ని విడిచి 135 ఏళ్లు గడిచిన ఆయన ఆశయాలు ఆయన సంస్కరణలు కొనసాగుతూనే ఉన్నాయి.

# నరేంద్రుని పాలనా శైలి మారేనా?






నరేంద్ర మోదీ పాలనా శైలిలో ప్రతీకాత్మక సంయమనం చోటుచేసుకోవాలని నేను ఆశిస్తున్నానుబీ పార్లమెంటులో చర్చలకు మరింత సమయాన్ని కేటాయించి అవి సమగ్రంగా జరిగేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షాల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్ల విధుల నిర్వహణ రాజ్యాంగబద్ధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రధాని మోదీతో సహ సీనియర్ మంత్రులు మన తోటి భారతీయ పౌరులు అయిన ముస్లింలను అనుక్షణం తెగనాడే అలవాటుకు స్వస్తి చెప్పి తీరాలి. ఇదే కాలమ్‌లో భారత ప్రజాస్వామ్య నవీకరణ గురించి నా భావాలు, ఆలోచనలు, ఆకాంక్షల గురించి తెలియజేస్తూ తదుపరి సార్వత్రక ఎన్నికల విషయమై ఒక ఆశను వెల్లడించాను. 'ఏ ఒక్క పార్టీ లోక్‌సభలో మెజారిటీ సీట్లు పొంద కూడదు. ఏకైక పెద్ద పక్షంగా ఆవిర్భవించిన పార్టీకి సైతం కనీస మెజారిటీ (272) కంటే తక్కువ సీట్లు రావాలి'– నా యీ చిన్న ఆశ గురించి ఒకటి రెండు ఆసక్తికరమైన విషయాలను తెలియజేసేందుకు కుతూహలపడుతున్నాను.మన ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాభావికంగా నిరంకుశవాది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులకు ఇటువంటి ప్రవృత్తి ఉండడం ఎంతమాత్రం తగదు. సార్వత్రక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు గణనీయమైన మెజారిటీతో గెలుపొందడంతో ఆయనలో నియంతృత్వ ధోరణులు మరింతగా పెరిగాయి. 18వ లోక్‌సభలో ఏ పార్టీకి కనీస మెజారిటీ ఉండకూడదన్న ఆశ నెరవేరడమనేది జూలై 2023లోను, ఆ తరువాత అనేక నెలల తరబడి కూడా అసాధ్యంగా కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 'ఫారిన్ ఎఫైర్స్' అన్న జర్నల్‌లో ప్రధాని మోదీ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ రాసిన ఒక వ్యాసంలో 'మోదీని, ఆయన పార్టీ బీజేపీని అధికారం నుంచి దించివేసేందుకు ఇండియా కూటమి చాలా చాలా కష్టపడవలసి ఉన్నది. మహా అయితే పార్లమెంటులో వారి మెజారిటీని దెబ్బతీయడం మాత్రమే ప్రతిపక్ష కూటమి చేయగలుగుతుంది' అని వ్యాఖ్యానించాను.అదే నెలలో ఒక మిత్రుడు నాకు రాసిన ఒక లేఖలో 'బీజేపీని ప్రతిపక్షం దెబ్బతీయడమేకాదు, పార్లమెంటులో ఆ పార్టీ మెజారిటీని కూలదోస్తుంది' అని పేర్కొన్నాడు. జర్నలిస్టు అనీల్ మహేశ్వరి ఆ మిత్రుడు. ఉత్తర భారతావని రాజకీయాల గురించి బాగా లోతైన అవగాహన ఉన్న పాత్రికేయుడు. హిందీ రాష్ట్రాలలో దశాబ్దాలుగా పాత్రికేయుడుగా పనిచేసిన అనుభవంతో వర్తమాన భారత చరిత్రపై ఆయన పలు పుస్తకాలు రాశారు. 'ది పవర్ ఆఫ్ ది బ్యాలెట్' అన్న సుప్రసిద్ధ గ్రంథానికి ఆయన సహ రచయిత. 'మీ భయాలు నిరాధారమైనవి. వామపక్షాలు, ఉదారవాదులు సైతం వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో విఫలమవుతున్నారు. రాబోయే సార్వత్రక ఎన్నికలలో బీజేపీకి ఇంచుమించు 230 సీట్లు మత్రమే రావచ్చు' అని కూడా ఆయన పేర్కొన్నారు. మార్చి 18న నాకు పంపిన ఒక ఈ–మెయిల్‌లో మహేశ్వరి ఇలా పేర్కొన్నారు: 'బీజేపీకి 230 సీట్లు మాత్రమే రాగలవని మరో మారు చెప్పుతున్నాను. ఉత్తరప్రదేశ్‌లోని 80 సీట్లలో ఆ పార్టీకి 30 మాత్రమే దక్కుతాయి. ఓటర్లలో ఆ పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తి ఉన్నది– రాహుల్‌గాంధీ నాయకత్వ దక్షత పట్ల నాకు సందేహాలు ఉన్నప్పటికీ బీజేపీయేతర పార్టీ నాయకులలో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్న ఏకైక నేత ఆయనేనని చెప్పి తీరాలి'. సార్వత్రక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవడానికి నెల రోజులు ముందే అనీల్ మహేశ్వరి ఈ విషయాలను పేర్కొన్నారు. రెండు దశల పోలింగ్ పూర్తయిన తరువాత, బీజేపీ మంచి మెజారిటీతో మళ్లీ అధికారానికి వస్తుందని వివిధ ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడయిన విషయం పట్ల పలువురు వ్యాఖ్యాతలు సంశయాన్ని వ్యక్తం చేశారు. పోల్‌స్టర్స్ పూర్తిగా పొరపడ్డారని కూడా కొంతమంది స్పష్టంగా అభిప్రాయడ్డారు. దేశ వ్యాప్తంగా ప్రచలితంగా ఉన్న ఒక అభిప్రాయానికి విరుద్ధమైన అభిప్రాయాన్ని ఘంటాపథంగా వ్యక్తం చేసిన నిశిత పరిశీలకుడు అనీల్ మహేశ్వరి. బీజేపీకి మెజారిటీ రాదని ముందే గ్రహించిన ప్రతిభావంతుడు. ఆయన దూర దృష్టి బహుదా అభినందనీయమైనది.1989–2014 సంవత్సరాల మధ్య పార్లమెంటులో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ లేదు. ఆ కాలంలో ఏడుగురు ప్రధానమంత్రులు అధికారంలో ఉన్నారు. వారిలో నలుగురు– వి.పి.సింగ్, చంద్రశేఖర్, దేవేగౌడ, ఐ.కె.గుజ్రాల్– ఒక్కొక్కరు రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలమే అధికారంలో ఉన్నారు. అదే కాలంలో కనీసం ముగ్గురు ప్రధానమంత్రులు– పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి, మన్మోహన్ సింగ్– కనీసం ఒక పర్యాయమైనా ఐదేళ్ల పాటు పూర్తిగా అధికారంలో ఉన్నారు.ఇప్పుడు మూడో పర్యాయం ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ ఈ విశిష్ట జాబితలో చోటు సాధించుకున్నారు లోక్‌సభలో తన పార్టీకి మెజారిటీ లేక పోయినప్పటికీ ఆయన ప్రధానమంత్రిగా ఉన్నారు. మోదీకి ముందు ప్రధానమంత్రిగా ఉన్నవారు ఆలనానుభవాలు, స్వభావ రీత్యా ఇతర పార్టీలతో సమన్వయ సహకారాలతో సమర్థ పాలననందించగలిగారు. వారికి పూర్తిగా భిన్నమైన పాలకుడు నరేంద్ర మోదీ. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి కాక పూర్వం ఇందిర, రాజీవ్ ప్రభుత్వాలలో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. వాజపేయి ప్రధానమంత్రి కాకపూర్వం మొరార్జీ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా ఉన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రికాకపూర్వం నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంవత్సరాల పాటు ఆరెస్సెస్ ప్రచారక్‌గా, బీజేపీ కార్యకర్తగా నరంద్ర మోదీ ఇతరులతో కలిసి, లేదా వారి నాయకత్వంలో పని చేసిన మాట నిజమే అయితే ఎన్నికల రాకీయాలలోకి ప్రవేశించిన నాటి నుంచీ ఆయన స్వతంత్రంగా ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రిగా గానీ, చివరకు ఎంపీ లేదా ఎమ్మెల్యేగా గానీ ఎన్నడూ ఆయన లేరు. 2001 నుంచి మోదీ ఒకే ఒక్క ధ్యేయంతో పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం లేదా దేశ ప్రధాన మంత్రి కావడమే ఆయన లక్ష్యంగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 23 సంవత్సరాల పాటు బిగ్‌బాస్, టాప్‌బాస్ లేదా సుప్రీంబాస్‌గా మాత్రమే ఆయనకు జీవితం తెలుసు.ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను నరేంద్ర మోదీ అవధులు లేని స్వీయ వ్యక్తి పూజను ప్రోత్సహించారు, పెంపొందించారు. తొలుత గుజరాత్‌ను, ఆ తరువాత దేశాన్ని మహా సంపద్వంతంగా తీర్చిదిద్దిన పాలకుడుగా, నాయకుడుగా తనను తాను దేశ ప్రజలకు, విశాల ప్రపంచానికి నిస్సంకోచంగా చాటుకున్నారు. ఇలా అధికారానికి వ్యక్తిత్వారోపణను మరింత ముమ్మరం చేసేందుకు గాంధీనగర్‌లోను, న్యూఢిల్లీలోను, తనకు ఎటువంటి మినహాయింపులు లేని విధేయత చూపాలని కేబినెట్ సహచరులను పురిగొల్పారు. మోదీ ఆశించిన విధంగానే వారూ ఆయన అధికారాన్ని సంపూర్ణంగా అంగీకరించారు. విధేయులు అయ్యారు. ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను తన ప్రభుత్వం ఎప్పుడు ఎక్కడ ఏ కొత్త ప్రాజెక్టును ప్రారంభించినా, దాని నిర్మాణాన్ని ముగించినా ఆ ఘనతను పూర్తిగా తనకే ఆపాదించుకోవడం ఆయనకు పరిపాటి అయింది.తన నేతృత్వంలో బీజేపీ వరుసగా మూడోసారి కూడా ఘన విజయం సాధిస్తుందని, తాను మరోసారి తప్పక ప్రధానమంత్రిని అవుతానని మోదీ విశ్వసించారు. అందుకే మూడోసారి ప్రధానమంత్రి పదవినధిష్ఠించిన వెన్వెంటనే తొలి 100 రోజుల్లో అమలుపరిచే ఒక ఎజెండాను ప్రజలకు నివేదించనున్నట్టు మోదీ ప్రకటించారు. తన 100 రోజుల ఎజెండాలో 50 నుంచి 70 లక్ష్యాలను మోదీ నిర్దేశించుకోనున్నారని మే 10న ఒక జాతీయ దినపత్రిక వెల్లడించింది. మోదీ తన తొలి 100 రోజుల్లో అమలుపరచదలిచిన ఎజెండా విషయమై అధికారులతో సమావేశమవనున్నారని జూన్ 2న మరో జాతీయ దినపత్రిక పేర్కొంది. గమనించారా? అధికారులతో సమావేశమవడానికి మాత్రమే మోదీ నిర్ణయించుకున్నారు! సరే, అనుకున్నవన్నీ జరగవు కదా. సార్వత్రక ఎన్నికల అనంతరం మోదీ మూడో ప్రభుత్వం వస్తుందని ఆయనతో పాటు చాలా మంది భావించారు. అయితే అనూహ్యంగా మోదీ మూడో ప్రభుత్వానికి బదులుగా ఎన్డీఏ రెండో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ దిగ్భ్రాంతికర పరిణామం ఒక ప్రశ్నను లేవనెత్తుతుంది! స్వాభావికంగా నిరంకుశుడు అయిన నాయకుడు ఒక ప్రజాస్వామ్య పాలకుడుగా పరిణమిస్తారా? ఈ పుణ్యభూమిలో తాను భగవంతుడి ప్రతినిధినని ఇటీవలే చెప్పుకున్న వ్యక్తి తననుతాను మానవ మాత్రుడుగా పరిగణించుకుంటారా? తానూ తప్పులు చేస్తానని అంగీకరిస్తారా? పాలనా వ్యవహారాలలో ఇతరుల సలహాలు తీసుకునేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారు. సలహాలు ఇచ్చిన వారి గురించి ఒక మంచి మాట చెప్పే సుగుణం ఆయనకు ఉన్నదా? పార్లమెంటులో సంఖ్యాబలం లేని ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని మోదీ, తన కేబినెట్ సహచరులకు మరింత అధికారాన్ని ఇచ్చేందుకు అంగీకరిస్తారా? తన ఎంపీలపై అనుచిత పెత్తనం చెలాయించడాన్ని మానుకుంటారా? ప్రతిపక్షాన్ని సమాదరించి పాలనలో దాని సహాయాన్ని తీసుకోవడానికి సిద్ధమవుతారా? తన పార్టీ పాలనలో లేని రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను గౌరవిస్తారా? జాగ్రత్తగా ఆలోచించిన తరువాత మాత్రమే సమాధానాన్ని ఇవ్వాల్సిన ప్రశ్నలివి.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు





**పెందుర్తి జయ జయహే**

పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 94 వ వార్డు వేపగుంట బీసీ కాలనీ కమ్యూనిటీ హాల్లో జి పి ఆర్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువకులందరికి ధన్యవాదాలు తెలియజేసి ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించిన 94 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంట్ల దివాకర్ కు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కారానికై పల్లాకి వినతి

**విశాఖపట్నం :జయజయహే :**

గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కలిసి అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ గ్రూపు పెట్టాలని ఒకేషనల్ కోర్సుకి అధ్యాపకులని ,పర్మినెంట్ ప్రిన్సిపాల్ ని యమించాలని, కాలేజీకి సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేయాలని, ఫార్మాసిటీ ఉద్యోగులకు వివిధ రాష్ట్రాల నుండి హోమి బాబా క్యాన్సర్ ఆస్పత్రికి వచ్చే రోగులకు సౌకర్యార్థం మెట్రో ట్రైన్ ని కూర్మన్నపాలెం నుండి లంకెలపాలెం వరకు పొడిగించాలని వినతి పత్రము అందజేయడం జరిగినది. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అగనంపూడి ఏరియా స్థానిక పెద్దలు పోరాట ఫలితంగా అగనంపూడి జూనియర్ కాలేజీ రావడం జరిగిందని కాలేజీ అధ్యాపకులు ఉత్తమ బోధన్ తో నేడు విశాఖ జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని కాలేజీలో అధ్యాపకులు నియమకం, బైపీసీ గ్రూపు, పర్మినెంట్ ప్రిన్సిపాల్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటాను అన్నారు. కాలేజీలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యెజన సోలార్ పథకంతో సి ఎస్ ఆర్ నిధులతో సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేస్తానని, మెట్రో ట్రైన్ ప్రస్తుతం సిటీ నుండి కూర్మన్నపాలెం వరకు ప్రతిపాదన చేయడం జరిగిందని రెండో విడతలో లంకెలపాలెం వరకు పొడిగించడానికి తగు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జీవీఎంసీ 85 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ గంతకోరు అప్పారావు 79 వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు గొల్లవిల్లి వెంకటరావు తెలుగు యువత నాయకులు బండారు చందు రమేష్ పాల్గొన్నారు.



# అనకాపల్లి దుర్గాదేవిని దర్శించిన మాడుగుల ఎమ్మెల్యే



**అనకాపల్లి : జయజయహే :**

నేడు అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామం లో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి గ్రామ పండుగ సందర్భంగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి గారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర గారు,డాక్టర్ శ్రీకాంత్ గారు అమ్మవారు ని దర్శించుకొని ప్రతేక్య పూజలు నిర్వయించారు,తదుపరి ఆలయ కమిటీ ప్రతినిధులు అతిథులని సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు సత్యనారాయణమూర్తి,మల్ల సురేంద్ర మాట్లాడుతూ ప్రజలు అందరికి దుర్గ దేవి ఆశీస్సులు ఉండాలని,అందరి సహకారం తో పండుగ ను ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా బాగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గొర్లి అప్పలరాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ,పచ్చికూర రాము,తలారి కాశీనాయుడు,చీకటి రాంబాబు,మరియు అధిక స్థాయి లో కూటమి పార్టీ నాయకులు పాల్గున్నారు.

# సామాజికసేవకు ప్రతిరూపం కోరాడ నాగభూషణం

**– టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**భీమిలి : జయాజయహే:**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణం మరణం పార్టీకి, భీమిలి నియోజకవర్గానికి తీరని లోటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. గురువారం ఉదయం అకాలరమరణం పొందిన నాగభూషణం పార్ధివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. సామాజిక సేవలో, సంఘ సేవలో ఎప్పుడూ ముందుండేవారని అన్నారు. ఎవరైనా అన్నార్తులు కష్టంతో వారి తలుపుతడితే సాయం చేసి పంపే చేతులను భీమిలి నియోజకవర్గం కోల్పోయిందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా ఉండి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మచ్చలేని పాలనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎంతో హుందాగా రాజకీయాలు చేశారని, అందరినీ కలుపుకుంటూ చిరునవ్వుతో పలకరించే మా నాగభూషణం ఇకలేరని తెలుసుకొని ఆప్తులు, అన్నార్తులు తల్లడిల్లారని అన్నారు. నాగభూషణం భౌతికంగా మనమధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు రూపంలో అనుక్షణం మనమద్యే ఉంటారని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని గంటా నూకరాజు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**–కార్పోరేటర్ డాక్టర్ కందుల నాగరాజు**

**విశాఖపట్నం : జయజయహే:**

ప్రజా సమస్యల పరిష్కారానికి అవిరళ కృషి చేస్తున్నట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డులోని పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. 34వ వార్డు కొబ్బరి తోటలో నవ వధువు యమునకు బంగారు తాళిబొట్టు, పట్టుచీర, పసుపు కుంకుమలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 32వ వార్డుతో పాటు నియోజకవర్గంలోని సుమారుగా అన్ని వార్డుల ప్రజల విన్నపం మేరకు వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపిస్తున్నట్లు వెల్లడించారు. అల్లిపురం నేరెళ్ల కోనేరు ప్రాంతంలో గల తన పార్టీ కార్యాలయంలో ప్రతిరోజు సాయంత్రం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమానికి పలు వార్డుల నుంచి ఎంతోమంది



వస్తున్నారని చెప్పారు.ప్రజల సమస్యలను విని, మరిన్ని వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకుని, సాధ్యమైనంత మేర వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్పోరేటర్ డా.కందుల నాగరాజు ను నేరుగా కలిసిన వారిని మాత్రమే కాకుండా తనను ఫోన్లో సంప్రదించిన వారికి కూడా వారి సమస్యలను సావధానంగా విని వారికి సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం



ఉందని, ఈ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ప్రజలందరూ భావిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రావు , గణేష్ ,వెంకట రావు , గురుమూర్తి ,నీలం రాజు ,నరేష్, కందుల కృష్ణ , రమేష్ పాడి , సీపీఐ బుజ్జి ,అప్పారావు ,జానకి ,భారతి , కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని పైడిమాంబ ఆలయంలో పూజలు



**విజయనగరం : జయజయహే :**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని గురువారం విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయంలో జనసేన నాయకులు గురాన అయ్యలు, ఆదాడమోహన్ రావులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఎంటి రాజేష్ , ఎమ్ . పవన్ కుమార్ , పి.అభిలాష్, పృథ్వీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# కిల్కారితో గర్భిణీలకు ఎంతో ఉపకారం : డిపిహెచ్ఎన్ఓ



**అరకు జిల్లా : జయజయహే :**

కేంద్ర ప్రభుత్వం అనేక పధకాలు అమలు చేస్తున్న అక్కడక్కడ ఇంక వివిధ కారణాలతో మాత శిశు మరణాలు సంభవిస్తూనే ఉన్నాయని డిపిహెచ్ఎన్ఓ భూలోకమ్మ సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు. అరకులోయ మండలంలోని మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాడగడ ఆసుపత్రి వైద్యుడు ఉదయ్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.జిల్లాలో మాతా శిశు మరణాలు నివారణకు అడ్డుకట్ట వేయాలంటే గర్భిణులుగా నమోదైన దగ్గర నుంచి ప్రసవం అయ్యే వరకు వారికి సేవలు అందించాలని ఆశా కార్యకర్తలకు ఏఎన్ఏంలకు ఎమ్.ఏల్.హెచ్.పిలకు సూచించారు.దీనిలోనే భాగంగా గర్భిణీలు బాలింతలకు ఆరోగ్య సమాచారాన్ని చేరవేసేందుకు కిల్కారి కాల్స్ పై అవగాహన కల్పించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిల్కారి ఆడియో కార్యక్రమం ద్వారా గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన ఆహారా నియమాలు వైద్య పరీక్షలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేలా కిల్కారి ఆడియో వినిపించాలని సూచించారు.గర్భిణీలను ఆప్యాయంగా పలకరించడంతోపాటు ఏ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలాంటి ఆహారం తీసుకోవాలి రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారం వైద్యం ఇలా అన్ని అంశాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు.వారానికి ఆడియో చొప్పున 72 వారాలపాటు వాయిస్ రూపంలో సమాచారం ఇవ్వాలన్నారు.కిల్కారి విధానంపై పీహెచ్సిలా వారిగా క్షేత్రస్థాయిలో సేవలు అందించే ఏఎన్ఎంలు అశా కార్యకర్తలకు కిల్కారి ఎంతో ఉపకారి అన్నారు.గర్భిణిగా నమోదైన నాలుగో నెల నుంచి ఏడాది వరకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఉదయ్ ప్రశాంత్ సూపర్వైజర్లు కుమారి ముత్యాలమ్మ భద్రయ్య హెల్త్ అసిస్టెంట్లు చిన్న రమణ నీలంబట్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నాటక పోటీల కళా వేదికకు శంకుస్థాపన

**భీమవరం : జయజయహే :**

భీమవరంలోని డిఎన్నార్ కళాశాల గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో చైతన్య



భారతి,సంగీత నృత్య నాటిక పరిషత్ 18వ జాతీయస్థాయి నాటిక పోటీల కళా వేదికకు గురువారం పరిషత్ సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈనెల 24 నుంచి 27వ తేదీల్లో భీమవరంలో చైతన్య భారతి నాటికల పోటీలను నిర్వహిస్తున్నట్లు నాటక పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు రాయప్రోలు భగవాన్, మంతెన రామ్ కుమార్ రాజు, పి. ర్. ఓ. భట్టిప్రోలు శ్రీనివాసరావు తెలిపారు. దీనిలో భాగంగానే నేడు వేదిక నిర్మాణానికి గం.9.36 ని.ల ముహూర్తానికి శంకుస్థాపన చేసుకున్నామని, 17 ఏళ్లుగా భీమవరంలో చైతన్య భారతి నాటక పరిషత్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నాటక పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమం లో డి ఎన్. ర్. కళాశాల జాయింట్ సెక్రటరీ కూనపరాజు రామకృష్ణ%శీ%రాజు, అసిస్టెంట్ సెక్రటరీ బోసురాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాయప్రోలు శ్రీనివాసమూర్తి, వి. హెచ్. పి. ప్రాంతీయ అధ్యక్షులు వబిలిశెట్టి వెంకటేశ్వరులు, నాటక పరిషత్ సభ్యులు కోశాధికారి బొండా రాంబాబు, కోట్ల నాని, కె. సత్యకుమర్, పేరిచర్ల లక్ష్మణ వర్మ,పెన్నాడశ్రీను, కనగర్ల రామకృష్ణ,కొణకంచివెంకటరమణమూర్తి, సహాయకార్యదర్శి యమ్.హేమసుందర్,అంగరచిన వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిధిగా డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు

**విజయవాడ : జయజయహే :**

ఫరీదాబాద్ లో జరిగే ప్రతిష్ఠాత్మకమైన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుల ప్రధానోత్సవానికి ఈసారి విజయవాడ నుండి ప్రముఖ గౌరవ డాక్టర్ అవార్డు గ్రహీత డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు ను 15 వ సారి ముఖ్య అతిథిగా ఆహ్వానించడం విశేషం. మ్యాజిక్ మరియు ఆర్ట్స్ యూనివర్సిటీ మరియు మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సంయుక్తంగా ఏప్రిల్ 12 న, శనివారం ఫరీదాబాద్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనుంది. భారతదేశం నలుమూలల నుండి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖులు ఈ అవార్డుల కార్యక్రమానికి హాజరై అవార్డులు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని అధికార అనుమతుల తో, మ్యాజిక్ బుక్ రికార్డ్స్ చైర్మన్ డాక్టర్ సి.పి. యాదవ్ ఆధ్వర్యంలో, ప్రపంచ ప్రఖ్యాత మెజీషియనే సమక్షంలో నిర్వహణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుప్రీం కోర్టు న్యాయవాది డాక్టర్ రామ్ అవతార్ శర్మ, వ్యవసాయ జిల్లా అధికారి డాక్టర్ రాజేంద్ర సైనీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు పాల్గొనడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ విషయాన్ని విజయవాడలోని తన కార్యాలయంలో డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు మీడియాకు తెలియజేశారు. మ్యాజిక్ మరియు ఆర్ట్స్ రంగాలలో తన సేవలకు ఈ గుర్తింపు మరోసారి లభించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.



# జీవీఎంసీలో జనసేన పార్టీ కార్పొరేటర్లతో భేటీ అయిన విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం : జయజయహే :**

విశాఖజిల్ల కార్యాలయం లో విశాఖ జిల్లా అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ సూచనలు మేరకు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంత లక్ష్మి అధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ డిప్యూటీ మేయర్ అవిశ్వాసం పై 11 మంది కార్పొరేటర్లు తో సమావేశం జరిగింది ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ జనసేన కార్పొరేటర్లు ఏకాభిప్రాయం తో అవిశ్వాసంకి సపోర్ట్ చేయాలి అని తగు సూచనలు ఇవ్వటం జరిగింది. పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాటే అందరికి శిరోధైర్యం అని చెప్పటం జరిగింది.ఇందులో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద్, కార్పొరేటర్లు మూర్తి యాదవ్ ,కందుల నాగరాజు , సాదిక్ , లీలావతి , మేరీ జోన్స్ , ఉషశ్రీ , పూర్ణ శ్రీ , బట్టు సూర్యకుమారి , కంటిపాము కామేశ్వరి పాల్గొన్నారు.





# జిల్లాకు 12 జాతీయ నాణ్యత హామీ ప్రమాణ సర్టిఫికేట్స్

**-ఇదే స్ఫూర్తితో గిరిజన మైదాన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**

**-వైద్యారోగ్య శాఖ అధికార, సిబ్బందిని అభినందించిన కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్**

**పార్వతీపురం, (జయజయహే )**

పార్వతీపురం మన్యం జిల్లాలోని గల ఆయుష్మాన్ ఆరోగ్య సబ్ సెంటర్ల కు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది 12 జాతీయ నాణ్యత హామీ ప్రమాణ సర్టిఫికెట్స్ పొందడం ఆనందదాయకమని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషిచేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ గురువారం నాడు తమ కార్యాలయంలో అభినందించారు. మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ లకు చెందిన కేంద్ర ప్రభుత్వ వైద్య ఉన్నత అధికారులు జిల్లాలోని 15 ఆయుష్మాన్ ఆరోగ్య సబ్ సెంటర్లలో మౌలిక వసతులు, రోగులకు సిబ్బంది అందించే వైద్యసేవలలో నాణ్యతలతో పాటు మందులు పంపిణీ, టీకాలు వేయడం, గర్భిణీలకు ఆరోగ్య పరిరక్షణ తదితర విభాగాల ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గల నేషనల్ హెల్త్ సిస్టం రీసోర్ సెంటర్ (ఎన్ ఎస్ ఆర్ సి) పరిశీలనలో 12 సబ్ సెంటర్లు ద్వారా సంతృప్తికరమైన సేవలు అందుతున్నట్లు నేషనల్ హెల్త్ రిసోర్స్ సెంటర్ ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ మేరకు ఆయా సబ్ సెంటర్ లకు నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్స్ ను మంజూరు చేశారు. ఒకేసారి జిల్లాలో 12 సబ్ సెంటర్ లకు ఎన్కాస్ సర్టిఫికెట్లు మంజూరు కావడం హర్షంపదగ్గ విషయం. ఇందులో గిరిజన ప్రాంతాల్లో గల సబ్ సెంటర్లు ఎక్కువగా ఉండటం పట్ల జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గిరిజన ప్రాంతాలు, మైదాన ప్రాంతాల ప్రజలకు అవసరమైన నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ , ఎస్ భాస్కరరావు ఆధ్వర్యంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్, రఘు , జిల్లా టిబి అధికారి డాక్టర్ ,వినోద్, ఉమ్మడి జిల్లా క్వాలిటీ ఎస్యురెన్స్ అధికారి కె శ్రీనివాస్ , జిల్లా పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ డాక్టర్ , డి రమణకుమార్ (రఘు) క్వాలిటీ మోనిటరింగ్ జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ మణికంఠ జిల్లా కలెక్టర్ ను కలిసి జిల్లాకు లభించిన ఎన్కాస్ సర్టిఫికెట్లు గురించి వివరించారు.




# పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్







**విశాఖపట్నం : జయజయహే :**

కలెక్టర్ కార్యాలయం సమీపంలో అక్షయ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక టెక్నాలజీతో , అత్యంత ప్రాధాన్యత కలిగిన పరికరాలతో, ఉన్నత ప్రమాణాలతో హాస్పిటల్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు. ఫిషింగ్ హార్బర్ రోడ్ లో బుక్క వీధి వద్ద %ఎవీ=% మార్ట్ ను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించారు. ప్రజలందరికీ అందుబాటు ధరలలో నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సౌత్ ఇన్చార్జి సుధాకర్ గారు, కార్పొరేటర్ లు, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలు వెనువెంటనే పరిష్కరించగా, పలు సమస్యల ను సంబంధిత అధికారులకు తెలియపరిచారు. అనంతరం పోలమాంబ ఆలయం, సత్యనారాయణ స్వామి ఆలయం తో పాటు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను స్వీకరించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు..

## నేడు శ్రీ నందీశ్వరుని ప్రధమ వార్షికోఉత్సం



**విజయనగరం: జయజయహే :**

లక్కవరుపుకోట మండలం జమ్మాదేవిపేట గ్రామం కొత్త బోజంకి వారి కల్లాల లో వెలసిన శ్రీనందీశ్వరుని ప్రధమ వార్శికోఉత్సవం జరుగుతుందని ఆలయ నిర్వహణ కమిటీ నిర్ణయించింది.నేడు ఉదయం అయిదు గంటలకు స్వామివారికి విశేష అభిషేకాలు జరుగుతాయని అనంతరం ప్రత్యేక పూజలు గ్రామ పురోహితుడు రాముశర్మ నిర్వహిస్తారని పూజలలో భక్తులు విరివిగా పాల్గొని స్వామి దర్శనం చేసుకొని మధ్యాహ్నం జరిగే అన్నసమారాధనలో అన్న ప్రసాదం స్వీకరించి స్వామి వారి కృపా కటాక్షములు పొందాలని భక్తులను కమిటీ కోరింది. వార్షికోత్సవంలో భాగంగా సాయంత్రం పౌర్ణమి తగులు పూజ,భక్త బృందంచే కోలాట ప్రదర్శన తో పాటు రాత్రి తొమ్మిది గంటలకు శ్రీ సింహాద్రి అప్పన్న అఖండ నామ సంకీర్తన జరుగునని ఆలయ కమిటీ తెలియజేసింది. అత్యంత మహిమ గల నందీశ్వర స్వామి దేవాలయం దినదినాభివృద్ది చెందేందుకు భక్తులు అన్నివిధాలా సహకరించాలని, దర్శనంకి దేవాలయానికి వచ్చిన భక్తులు ఆలయంలో పరిశుభ్రత పాటించి కమిటీ వారికి సహకరించాలని కోరారు.

## త్రాగునీటి పథకాన్ని పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ



**విజయనగరం జయజయహే :**

దత్తిరాజేరు, బాడంగి మండలాలకు త్రాగునీరు అందించే రక్షిత నీటి పథకాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత గురువారం తనిఖీ చేశారు.ఈ పథకం నుంచి నీటి సరఫరాపై ఆరా తీశారు. బుధవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో బాడంగి జెడ్పిటిసి సభ్యులు లేవనెత్తిన త్రాగునీటి సమస్యపై జిల్లా కలెక్టర్ అంబేద్కర్ స్పందిస్తూ, ఈ పథకాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కవిత ఈ పథకాన్ని గురువారం పరిశీలించారు. బాడంగి మండలంలోని వేగావతి నదిపై పాల్తేరు గ్రామం వద్ద ఉన్న ఊటబావుల నుంచి బాడంగి, దత్తిరాజేరు మండలాల్లోని 68 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. ఈ పథకం సక్రమంగానే పనిచేస్తోందని, ఎటువంటి అంతరాయం లేదని ఆమె తెలిపారు. మొత్తం 68 గ్రామాలకు త్రాగునీటి సరఫరా జరుగుతోందని ఎస్ఈ స్పష్టం చేశారు.

## కోరాడ కు నివాళులర్పించిన భీమిలి ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, జయజయహే :**

భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కోరాడ నాగభూషణం మృతికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆనందపురంలో గురువారం నాగభూషణం పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ బలోపేతానికి నాగభూషణం ఎంతో కష్టపడ్డారని, మరణం ప్రజలకు తీరని లోటని చెప్పారు.

# పేద ఆడపిల్ల పెళ్లి ఖర్చులకు 25 వేలు ఆర్థిక సాయం

**– చేయూతనందిస్తున్న విసిఐ**




**నర్సీపట్నం ఏప్రిల్ 10**

నర్సీపట్నం వాసవిక్లబ్ ఆయుష్మాన్ అభ్యర్థనమేరకు వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ నుండి కళ్యాణమస్తు పథకం కింద 25 వేల రూపాయలు అతి సాయాన్ని అనకాపల్లి జిల్లా గవర్నర్ కొల్లి పార్వతి గురువారం పెళ్లి కుమార్తె చెక్క పద్మవతి వ తల్లిదండ్రులకు అందజేశారు. దీంతో ఆ కుటుంబం బిసిఐకు అంతర్జాతీయ అధ్యక్షులు ఇరకుల రామకృష్ణకు, జల గవర్నర్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఆయుష్మాన్ సభ్యులు గవర్నర్ కొల్లి పార్వతి ఆర్ సి కుసుమంచి కృష్ణ ఆర్.సి వెలగ నారాయణరావు ఐపీసీ దేవత అరుణ పాల్గొన్నారు. అలాగే వాసవిక్లబ్ ఆయుష్మాన్ తరుపున అమ్మాయికి స్టాండ్ ఫ్యాన్ అందజేశారు.

## కూర అంజిరెడ్డి కుటుంబ సభ్యులనుపరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ జయ జయహే గుడిసె హరీష్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు కూర అంజిరెడ్డి తండ్రి గారైన కూర రాజిరెడ్డి ఇటీవల మరణించగా, వారి స్వగ్రామం తంగళ్ళ పెల్లి మండలం బద్దెనపెల్లిలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కొలిపాక నర్సయ్య, ముత్త మహేష్, వెంకట్ సాయి తదితరులు

## కొదురుపాక అంగన్వాడీ కేంద్రం లో ఫోషణ పక్షం వేడుకలు

**–జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, సీడీపీవో సౌందర్య ,సుపర్వైజర్ శంకరమ్మ**




**వేములవాడ జయ జయహే గుడిసె హరీష్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం కొదురుపాక అంగన్వాడి కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాస పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈనెల 8 నుండి 22 తారీకు వరకు పోషణ మాస ఉత్సవాలు ఉంటాయని అందులో భాగంగానే హ్యాండ్ వాష్ ఎలా అని పరిశుభ్రత పైనా తల్లులకు అవగాహన కల్పించారు మరియు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు తీసుకునే పోషణహకారాల గురించి తెలిపారు అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేకమైన పోషణాకారాలు ఆహారం అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రాజెక్ట్ సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ శంకరమ్మ కొదురుపాక అంగన్వాడి టీచర్లు పద్మ చంద్రకళ సూర్య లక్ష్మి ఆయాలు హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా సగ్గు రాహుల్ నియామకం..




**వేములవాడ టౌన్ జయ జయహే**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వేములవాడ పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో పలు పదవులను వారు భర్తీ చేశారు. వేములవాడ పట్టణ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన సగ్గు రాహుల్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ ఆయనకు నియమక పత్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తను నియమకానికి కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డమీద శ్రీనివాస్, పట్టణ బిజెపి నేతలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామీణ పేదల పొట్ట గొడుతున్న కేంద్ర ప్రభుత్వం



**మాడుగుల, ఏప్రిల్ 10**

కేంద్రం ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హమి కూలీలు పొట్ట గోడుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి పేర్కొన్నారు. గురువారం వారు మాడుగులలో విలేకరులతో మాట్లాడారు.కేంద్ర నుండి ఆంధ్రప్రదేశ్కు రావాల్సింది రూ.2,030 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఈ ఏడాది మార్చి 21 నాటికి రాష్ట్రాలకు కేంద్రం చెల్లించాల్సిన బకాయిలు 26,097.23 కోట్లుగా వుందని అన్నారు బిజెపి పాలిత 'డబుల్ ఇంజన్' రాష్ట్రాల్లో కూడా పెద్ద మొత్తాల్లోనే బకాయిలు పెండింగ్లో వున్నాయని ఆ రాష్ట్రాలు కూడా ఇంకా పద్దులు అంద చేయలేదనే వాదననే కేంద్ర ప్రభుత్వం చేస్తుందా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన ప్రశ్న అన్నారు. ఇంత పెద్ద మొత్తాలను విడుదల చేయడంలో ఇలా జాప్యం చేస్తుందని తెలిపారు.దీని వల్ల ఉపాధి హమి కూలీలు సకాలంలో వేతనాలు చెల్లింపులు లేక తీవ్రంగా ప్రబావం చూపుతుందని తెలిపారు .ఫలితంగా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకం కలుగుతోందని అన్నారు నిరుపేదలైన గ్రామీణ కూలీల వేతనాలను ఇలా నిలుపుచేయడమనేది పెద్ద సవాలుగా మారుతోందని అగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశం ఆర్థిక అగ్రశక్తిగా ఆవిర్భవిస్తోందని కేంద్ర ప్రభుత్వం ఒక పక్క గొప్పలు చెప్పుకుంటోందని,కానీ మరోపక్క కోట్ల మంది పేద కూలీలకు జీవనాడిగా వున్న గ్రామీణ ఉపాధి హామీ పనులకు అవసరమైన నిధులను కూడా విడుదల చేయడంలో విఫలమవుతోందని తెలిపారు. 'ఉపాధి' చట్టాన్ని దెబ్బ తీయాలనే ఇలా వేతనాల చెల్లింపులను ఉద్దేశ్యపూర్వకంగా మోడీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని తెలిపారు. ఈఅంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించి,కూలిలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వాలని వెంటనే బకాయిలు చేల్లించాలని వారు డిమాండ్ చేసారు.


కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు రావలసిన బకాయి అక్షరాల రూ.26 వేలకోట్లు బకాయిలు ఉన్నాయని.అందులో ఆంధ్రప్రదేశ్కు రావలసిన బకాయి రూ.2,030 కోట్లుఅని తెలిపారు. ఈ మొత్తంలో కార్మికుల వేతనాల కింద రూ.1,5277.0 కోట్లు, సామాగ్రి, పాలనా పరమైన ఖర్చుల కింద రూ.10,820.23 కోట్లు ఇవ్వాల్సివుందని తెలిపారు కూలీలు బకాయిలు గురించి ఎప్పుడు అందోళన చేసిన, రాష్ట్రాలు ఇంకా పద్దులు సమర్పించలేదని సాకులు చెబుతూ కేంద్ర ప్రభుత్వం ఈ విషయానికి సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటోందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి బదులుగా కేంద్రం చెల్లింపులను నిలుపు చేస్తోందని దీనివల్ల గ్రామీణ కార్మికుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటోంది అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొత్తం

# వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఉత్కంఠకు తెర

**– ఎట్టకేలకు కుదిరిన సయోధ్య**
**– చెరి 6 నెలలు అధ్యక్ష పదవి**
**– ఒప్పుకున్న అధ్యక్ష పదవికి పోటీ చేసిన అభ్యర్థులు**

**వేములవాడ టౌన్ జయ జయ హే**

వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం బార్ అసోసియేషన్ హాల్లో జరగగా అధ్యక్ష పదవికి పోటీ చేసిన గుండా రవి, గుడిసె సదానందం కు చెరి 48 ఓట్లు రావడంతో ఎన్నిక టై అయింది.. దీంతో ఎన్నికల అధికారి ఇద్దరి అభ్యర్థులతో చర్చలు జరపగా ఇరువురు సభ్యులు ఒప్పుకోకపోవడంతో ఎన్నికను ఎన్నికల అధికారి కేశన్న గారి గోపికృష్ణ వాయిదా వేశారు. గురువారం మరొకసారి ఎన్నికల అధికారి ఇద్దరు సభ్యులతో సమావేశం నిర్వహించగా, శాంతియుత వాతావరణం లో ఇరువురు సభ్యులు చెరి ఆరు నెలలు అధ్యక్ష పదవి లో కొనసాగుటకు ఒప్పుకున్నారు. మొదటి ఆరు నెలలు గుండా రవి, తర్వాత ఆరు నెలలు గుడిసె సదానందం పదవిలో కొనసాగుటకు ఒప్పందం కుదిరింది. దీంతో నిన్నటి నుండి ఉత్కంఠకు దారి తీసిన అధ్యక్ష ఎన్నికలకు తెరపడింది...



# అన్నదాతా సుఖీభవ

**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




**వేములవాడ టౌన్ జయ జయహే**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1448 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు అన్నార్తులకు అన్నదానంతో పాటు మినరల్ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా దొంతుల లవణ్ కుమార్ కాత్యాయని దంపతులు, వెంకటరావుపల్లి వాస్తవ్యులు నక్క సంతోష శ్రీకాంత్ దంపతులు, జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని లేదా ట్రస్టు ఫోన్. నం.92469 39388 ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు





**–జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్.**

**వేములవాడ టౌన్ జయ జయహే**

శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రుల రాక సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్తమనికి మంత్రుల రాక సందర్భంగా సుమారు 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. యూనిట్ ప్రారంభోత్సవ ప్రాంగణంలో, విఐపి గ్యాలరిలో, సభ ప్రాంగణంలో, వివిఐపి, జనరల్ పార్కింగ్ ప్రదేశలలో బందోబస్తులో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగాఉంటూ విధులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ నశేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సదన్ కుమార్, మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐలు రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**పిఠాపురం, జయ జయహే :**

పిఠాపురం మున్సిపల్ కార్యాలయం పక్కన మార్కెట్ సెంటర్లో పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ (పిజెఏ) ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం పిఠాపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా పాత్రికేయులు భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్, పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ (పిజెఏ) గౌరవాధ్యక్షుడు కొండేపూడి శంకర్రావులు విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై తమ కలంతో గళాన్ని వినిపించే పాత్రికేయులు ఇలా సామాజిక సాంఘిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మండే వేసవితాపానికి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించేలా పాత్రికేయులు ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమని తెలిపారు. కొండేపూడి శంకర్రావు మాట్లాడుతూ జీతభత్యాలు లేని పాత్రికేయులు తమ సొంత ఖర్చులతో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని జర్నలిస్టులు చేస్తున్న ఈ కార్యక్రమం ఒక సామాజిక సేవ కర్తగా తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాయుడు శీనుబాబు ఈ అసోసియేషన్ తరపున ప్రతివారం నియోజకవర్గంలోని 3 మండలాల్లో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పం చేశామన్నారు. ఇందుకు సహకరిస్తున్న పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు సెక్రెటరీ వేగా న్యూస్ ఛైర్మన్ శ్యాంప్రసాద్, ట్రెజరర్ ఆర్.కె.టివి రామకృష్ణ, మెంబర్స్ సింహగర్జన పత్రికా సంపాదకుడు సునీల్ కుమార్ యాండ్ర, ఆంధ్రరేఖ బ్యూరో దడాల సత్తిబాబు, సీనియర్ జర్నలిస్ట్ దాకే సింహాచలం, మైటివి రిపోర్టర్ ఏ.లక్ష్మణ్, మనవార్త రిపోర్టర్ కిషోర్, ఆంధ్రరేఖ రిపోర్టర్ రమేష్, గళం రిపోర్టర్ డి.సతీష్, వెలుగు రిపోర్టర్ సోమేశ్వరరావు, ఆజాద్ రిపోర్టర్ పి.జనార్ధన్, ఆర్టీఐ రిపోర్టర్ కామేశ్వరరావు (దొరబాబు), భారత్ రిపోర్టర్ సాగర్, నేటిబ్రహ్మాస్త్రం రిపోర్టర్ బాలెం నూకరాజు, ఆంధ్రన్యూస్ రిపోర్టర్ కరుణ్ రాజు, రిపోర్టర్ వై.అనిల్, క్యాండిల్ మీడియా రిపోర్టర్ సూర్యం, జి.ఎస్.బి.వార్త రిపోర్టర్ చిన్నా, 5ప్లస్ మీడియా రిపోర్టర్ కె.శ్రీనివాస్, ఎన్.డి.ఎల్ న్యూస్ రిపోర్టర్ ఎన్.కృష్ణ, వై.యస్.ఎం.రిపోర్టర్ జొన్నాడ లోవరాజు, స్టేట్ రిపోర్టర్ ఫణి తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# అమృత నర్సింగ్ కాలేజ్ లో శక్తీ యాప్" పై అవగాహన సదస్సు

**–శక్తీ యాప్ మహిళల భద్రతకు అత్యవసర సహాయక యాప్ సీఐ కె వి సతీష్ కుమార్**





**పెందుర్తి జయ జయహే**

పెందుర్తి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ చినముషిడివాడలోని అమృత నర్సింగ్ కాలేజ్ వద్ద, అక్కడ అభ్యసిస్తున్న 150 మంది నర్సింగ్ విద్యార్థినీలతో కలిసి "శక్తీ యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా, సీఐ మాట్లాడుతూ "శక్తి యాప్" మహిళల భద్రతకు ప్రభుత్వము రూపొందించబడిన అత్యవసర సహాయక యాప్ అని తెలియజేశారు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలు ఒక్క క్లిక్తో పోలీస్ సహాయాన్ని పొంద వచ్చని వివరించారు ఈ యాప్ ద్వారా జీపీఎస్ ఆధారంగా స్థానిక పోలీస్ పెట్రోలింగ్ టీం తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని సహాయం అందిస్తుంది వేధింపులు,అనుమానాస్పద పరిస్థితులు,ఒంటరిగా ప్రయా ణించే సమయంలో భయాందోళన కలిగినపుడు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియ జేశారు అలాగే,వాల్యూమ్ బటన్ను వరుసగా మూడుసార్లు నొక్కడం ద్వారా కూడా %బూూ% అలర్ట్ పంపవచ్చు అని విద్యార్థిను లకు వివరించారు ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది కాలేజ్ ఫ్యాకల్టీ మెంబర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు చివరగా ప్రతి యువతి తప్ప కుండా శక్తి యాప్ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకొని భద్రత పరంగా అప్రమత్తంగా ఉండాలనే విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల 30న జరగనున్న చందనోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి






**-ఎవరికీ ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయండి**

**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, జయ జయహే:**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం ఈ నెల 30వ తేదీన జరగనుందని, ఈ యాత్రను సజావుగా, శోభాయమానంగా నిర్వహించేందు కు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టిక్కెట్ల విక్రయం నుండి వాహనాల నిర్వహణ వరకు ప్రతీ అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి అని పేర్కొన్నారు. ఏప్రిల్ 29 సాయంత్రం 6 గంటల నుంచి సాధారణ దర్శనాలు నిలిపివేత చేయనున్నారని, రూ.1000, రూ.300 ధరల టిక్కెట్ల విక్రయాన్ని అనుకూల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు పాసుల జారీ చేయాలని, కొండపైకి, దిగువన భక్తుల రవాణా కోసం తగిన సంఖ్యలో ఆర్ టీ సి బస్సుల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి, మజ్జిగ కేంద్రాలు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులు, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు , పార్కింగ్ సమస్య నివారణకు అదనపు స్థలాల అభివృద్ధి చేయాలని తెలిపారు. పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చీ మాట్లాడుతూ చందనోత్సవం జరుగు ప్రతిచోట కొండపై మరియు దిగువ ప్రాంతంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.పార్కింగ్ కోసం అదనపు స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, ఇతర రెవెన్యూ, వైద్య, రవాణా, ఆర్టీసీ, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అన్ని విభాగాల మధ్య సమన్వయం కీలకం అని చెబుతూ, అధికారులు తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ వేడుకను విజయవంతం చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

# తెలంగాణలో 604 కొత్త బ్రాండ్లు



**హైదరాబాద్ :** దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు, సేవించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజలతో ఎక్కువ మద్యం తాగించాలని చూస్తోంది. ఈమేరకు కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే కొత్త బ్రాండ్లు అందుబాటు లోకి రానున్నాయి.తెలంగాణ మద్యం మార్కెట్‌లో కొత్త బ్రాండ్ల ఆగమనానికి మార్గం సుగమమవుతోంది. అబ్కారీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, వీటిలో ఇండియన్, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ల అమ్మకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. అదే సమయంలో, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా రాజుకుంది, రెండు వర్గాలూ ఆదాయం, నిబంధనలపై ఆరోపణలు-ప్రత్యారోపణలతో వాతావరణాన్ని వేడెక్కించాయి. ఈ కథనం ఈ అంశాలను వివరంగా చర్చిస్తుంది.తెలంగాణ అబ్కారీ శాఖ ప్రకారం, మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, 273 విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఈ దరఖాస్తుల్లో 47 కొత్త కంపెనీల నుంచి 386 బ్రాండ్లు, 45 పాత కంపెనీల నుంచి 218 బ్రాండ్లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల అమ్మకాల కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ దరఖాస్తులను ఆహ్వానించింది, దీనివల్ల మద్యం మార్కెట్‌లో వైవిధ్యం, పోటీ పెరిగే అవకాశం ఉంది. ఈ కొత్త బ్రాండ్లు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో మద్యం వినియోగం గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా సుమారు రూ.30,000 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ అంచనా. కొత్త బ్రాండ్ల ఆగమనంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, కొత్త బ్రాండ్ల పరిచయం వల్ల స్థానిక బ్రాండ్లపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. విదేశీ బ్రాండ్ల రాకతో ప్రీమియం మద్యం వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది, ఇది రాష్ట్రంలోని హై-ఎండ్ బార్లు, రెస్టారెంట్లకు లాభదాయకంగా మారవచ్చు.బ్రాండ్ల దరఖాస్తులతో పాటు, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా తెరపైకి వచ్చింది. తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోసియేషన్, బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో మద్యం ఆదాయంలో 85% వైన్ షాపుల ద్వారా, కేవలం 15% బార్ల ద్వారా సమకూరుతుందని వైన్స్ డీలర్స్ ఆరోపించారు. అయినప్పటికీ, బార్లకు రాత్రి 12 గంటల వరకు వ్యాపార అనుమతి ఉండగా, వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూసివేయాలని నిబంధన ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు వైన్ షాపులపై ఆంక్షలుగా పనిచేస్తున్నాయని, బార్లకు మాత్రం అనవసరమైన వెసులుబాటు కల్పిస్తున్నాయని వారు ఆరోపించారు.బార్స్ అసోసియేషన్, మరోవైపు, వైన్ షాపులు తమ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని, రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలను నియంత్రించాలని వాదిస్తోంది. ఈ వివాదం రాష్ట్రంలో అబ్కారీ నిబంధనలపై కొత్త చర్చకు దారితీసింది, ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను ఎలా సాధిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కొత్త బ్రాండ్ల దరఖాస్తులతో అబ్కారీ శాఖ ముందు కొన్ని సవాళ్లు ఉన్నాయి. మొదట, ఈ బ్రాండ్ల నాణ్యత, ధరల నియంత్రణను పర్యవేక్షించడం. రెండవది, నకిలీ మద్యం, అక్రమ అమ్మకాలను నియంత్రించడం. గతంలో తెలంగాణలో నకిలీ మద్యం సరఫరా కేసులు నమోదైన నేపథ్యంలో, కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. అందుకే, అబ్కారీ శాఖ కఠినమైన తనిఖీలు, నిబంధనల అమలుపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో, వైన్ షాపులు, బార్ల మధ్య వివాదాన్ని పరిష్కరించి, నిబంధనలను సమానంగా అమలు చేయడం కూడా అధికారులకు సవాలుగా మారిందితెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తోంది. అబ్కారీ శాఖ ద్వారా సేకరించిన రాబడి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతోంది. అయితే, మద్యం వినియోగం పెరగడం వల్ల సామాజిక సమస్యలు?మద్యపాన అలవాటు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు?కూడా పెరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయా అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడంతో పాటు, మద్యం వినియోగం వల్ల కలిగే సామాజిక సమస్యలను తగ్గించేందుకు సమగ్ర విధానం రూపొందించాల్సి ఉంది.

## మరో కొత్త పథకం..

## రైతులకు సర్కార్ గుడ్ న్యూస్

**హైదరాబాద్:** వ్యవసాయ శాఖలో మరో కొత్త పథకం పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. 'గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం' పథకాన్ని జూన్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులందరికి నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యమని మంత్రి అన్నారు. సుమారు 40, 000 మంది రైతులకు, 2500 నుంచి 3000 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి ముగ్గురు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు జూన్ మొదటి వారంలో ఈ పథక కింద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత నెలలో కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు పంట నష్టం అందించనున్నట్టు మంత్రి ప్రకటించారు. మార్చిలో కురిసిన వడగళ్ల వర్షాలకు 8,408 ఎకరాల్లో జరిగిన పంట నష్టం జరిగినట్టు గుర్తించామని మంత్రి పేర్కొన్నారు. నష్ట పరిహారం వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కాగా, ఈ నెలలో కురిసిన వడగళ్ల వానకు, ఈదురు గాలులకు పంట నష్టంపై ప్రాథమిక రిపోర్ట్ ప్రభుత్వానికి అందిందని.. పరిశీలించి వారికి కూడా నష్ట పరిహారం అందించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## కరీంనగర్‌లో కార్పొరేషన్ వర్సెస్ ఇరిగేషన్

**కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం....పట్టణ ప్రారంభ ప్రాంతం....8వ డివిజన్ అల్గునూరు పరిధిలోని శివారు ప్రాంతం.... కరీంనగర్- హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం... మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు కూత వేటు దూరం... ఇన్ని అడ్రస్సులు చెప్పిన ఆ కాలనీలను కనుక్కోలేని పరిస్థితి... ఎందుకంటే... ఆ కాలనీలకు 40ఏళ్లుగా గుర్తింపు లేదు... కనీసం ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గుర్తిస్తూ ఓ బోర్డు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి... ప్రస్తుతం ఈ ప్రాంతాలన్నీ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నాయి.అది కూడా కరీంనగర్ కు స్వాగతం చెప్పే మొట్టమొదటి కాలనీల సమస్యలపై ప్రత్యేక కథనం...ఒకప్పుడు ఎల్ ఎం డి కాలనీకి అనుబంధంగా ఇక్కడ శ్రీ వెంకటేశ్వర కాలనీ , హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఏర్పడ్డాయి.. ఇక్కడి ప్రాంతంలో ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు, వ్యవసాయదారులు, మత్స్యకారులు ఉన్నారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెం టర్, మానసిక వికలాంగుల పాఠశాల, బీసీ రెసిడెన్షియల్ హాస్టల్, మహిళా ప్రాంగణం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవాలయం లాంటివి ఉన్నా యి.

## వెంకటరాజుపురంలో బెల్లం పాక దగ్ధం



**దేవరాపల్లి, జయజయహే :**

బెల్లం పాకకు నిప్పు అంటుకొని రెండు పెనాల్లో మరుగుతున్న చెరకు రసంతో పాటు 80 బెల్లం దిమ్మలు అగ్నికీలల్లో కరిగిపోయిన ఘటన వెంకటరాజుపురం గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వర్షం కురుస్తుండటంతో బయట ఆరబెట్టిన చెరకు పిప్పిని పాకలో వేస్తుండగా ఒక్కసారిగా ఈదురుగాలుల భీభత్సానికి బెల్లం తయారు చేస్తున్న పొయ్యి నుంచి నిప్పురవ్వలు ఎగిసిపడి నిప్పంటుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. సుమారు రూ. లక్షకు పైబడి నష్టం జరిగిందని బాధితులు వనుం గంగమ్మ, రాముునాయుడు, అబద్ధం, శ్రీను, పెనగంటి సింహాచలంనాయుడు, లెక్కల రమణ తదితరులు వాపోయారు.

## డీన్ వ్యాన్ లీవెన్ సూక్తుల పుస్తకావిష్కరణ




**విశాఖపట్నం జయ జయహే**

కోపం, క్రోధం లేని సమాజం కోసం అవిరళ కృషిచేసిన అమెరికాకు చెందిన డీన్ వాన్ లీవెన్ తన జీవితకాలంలో చెప్పిన 72 సూక్తులతో కూడిన విశ్లేషణాత్మక సంచికను ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ గురువారం తన కార్యాలయంలో అందుకున్నారు. డీన్ వ్యాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, ఏ.యు ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థి ఆర్.మణిశంకర్ సంయుక్తంగా రూపొందించిన ఈ సంచికను విసి కి అందించారు. ఈ సంచికలో డీన్ వ్యాన్ లీవెన్ వివిధ సందర్భాల్లో చెప్పిన 72 సూక్తులను తమదైన శైలిలో వీరు విశ్లేషించారు. ప్రత్యేక సంచిక రూపొందించిన వ్యక్తులను ఈ సందర్భంగా ఏయు ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అమెరికాకు చెందిన ప్రివెన్షన్ స్పెషలిస్ట్, డీన్ వాన్ లీవెన్ కుమార్తె డియానా క్రాస్, వరల్డ్ వితౌట్ యాంగర్ నేపాల్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ డెస్ మర్దన్ బాస్నెట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంతో సంయుక్తంగా డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ వివిధ విద్యార్థులకు ఉపయోగంగా నిలిచే కోర్సులను నిర్వహించాలని భావిస్తున్నట్లు డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ ప్రతిపాదన చేశారు.

# విజ్జిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు




**-విశాఖపట్నం జయ జయహే**

జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలో విద్యుత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు చలివేంద్రాలను సంస్థ చైర్మన్ తలశిల విజయమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు కొమ్మాది జంక్షన్ గాయత్రి ఇంజనీరింగ్ కాలేజ్, కొమ్మాది చైతన్య ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది కొమ్మాది యూత్ ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తారని వాటికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం దేవుడు తనకిచ్చిన ఆలోచనగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోయ శ్రీను పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్ని, పిల్ల విజయ్ కుమార్, అవతార్ సింగ్, కొమ్మాదిలోని యువత పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com